# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
23-8-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 151

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## సిటీ ఆఫ్ డెస్టినీగా విశాఖకు పేరు


**ఉద్యోగాలు, ప్రతిభకు దేశంలోనే నంబర్‌వన్ సిటీ**

**బ్రిక్స్ దేశాల మంత్రుల సదస్సులో చంద్రబాబు**

విశాఖపట్నం: ఉద్యోగాలు, ప్రతిభకు దేశంలోనే నంబర్‌వన్ సిటీగా విశాఖపట్నం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం విశాఖపట్నంలో జరిగిన బ్రిక్స్ దేశాల యువజన, క్రీడ శాఖల మంత్రుల సాంస్కృతిక కార్యక్రమం 2026కు సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రిక్స్ దేశాల ప్రతినిధులకు సీఎం స్వాగతం పలికారు.

2లో

# బిజెపికి మంచి తరుణం!




తెలంగాణ రాజకీయాల్లో విచిత్ర పరిస్థితులు నెలకొంటున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు విభేదాల పర్వంతో వీధిన పడుతోంది. ఈ తరుణంలో ప్రత్యామ్నాయంగా నిలవాల్సిన గులాబీ పార్టీ బలోపేతం కావడం లేదు. భారతీయ జనతా పార్టీ సైతం పుంజుకునే ప్రయత్నం చేయడం లేదు.

- అధికార కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న విభేదాలు
- గులాబీ పార్టీ పై సన్నగిల్లుతున్న నమ్మకాలు
- సద్వినియోగం చేసుకోలేకపోతున్న కాషాయ పార్టీ
- తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి ఇదే మంచి సమయం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** ప్రస్తుతం తెలంగాణలో పొలిటికల్ గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. దానిని భర్తీ చేయాల్సిన అవసరం భారతీయ జనతా పార్టీకి ఉంది. తెలంగాణ తెచ్చిన పార్టీగా గులాబీ పార్టీ రెండుసార్లు అధికారం అందుకుంది. ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ఒకసారి అధికారంలోకి వచ్చింది. బలమైన మద్దతు

- మిగతా 3వ పేజీలో

## సీఎం విదేశీ పర్యటన బ్రేక్ వెనుక.. ధర్మపురి అరవింద్?!

నిజామాబాద్ ఎంపీ ఫిర్యాదుతో నిరాకరించిన కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ?

తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో సరికొత్త ప్రచారం

కాంగ్రెస్,బిజెపి మధ్య కొత్త వివాదం



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు బ్రేక్ వేసింది ఎవరు? భారత విదేశాంగ శాఖకు ఫిర్యాదు చేసింది ఎవరు? దీని వెనుక నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఉన్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కేంద్ర నిఘా వర్గాలకు ఆయనే ఫిర్యాదు చేశారన్న ప్రచారం సాగుతోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లండన్ పర్యటనతో పాటు అమెరికా పర్యటనకు ప్లాన్ చేసుకున్న సంగతి తెలిసిందే.

- మిగతా 2వ పేజీలో

## మా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నారు

**పిసిసి క్రమశిక్షణా సంఘానికి కొండా సురేఖ మరో లేఖ**


**కూతురు వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదన్న మల్లు**

హైదరాబాద్: టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ మరో లేఖ రాశారు. తనను, తన కుటుంబాన్ని కొందరు లక్ష్యంగా

## కాంగ్రెస్‌లో ఇమడలేరు.. బిఆర్ఎస్ లో చేరలేరు!


తీవ్ర అంతర్మధనంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు

హైకోర్టులో ముగిసిన వాదనలు ..సెప్టెంబర్ 16న తుది తీర్పు




**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు తీవ్ర ఆందోళనతో ఉన్నారా? అటు కాక ఇటు కాక పోయామని బాధతో ఉన్నారా? సెప్టెంబర్ 17న తీర్పు ఎలా

- మిగతా 2వ పేజీలో



## ఢిల్లీకి తాకిన వనపర్తి కాంగ్రెస్ పంచాయితీ!

సీనియర్ నేత చిన్నారెడ్డి పై ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫిర్యాదు

జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో పాటు మీనాక్షి నటరాజన్ కు వినతి

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** వనపర్తి కాంగ్రెస్ లో తలెత్తిన విభేదాలు ఢిల్లీకి తాకాయి. ఆ పార్టీ సీనియర్ నేత చిన్నారెడ్డి చేసిన కామెంట్స్ తెలంగాణ అధికార పార్టీలో సెగలు పుట్టించాయి. జీవన్ రెడ్డి మాదిరిగా తాను కూడా పార్టీ హై కమాండ్ పై తిరుగుబాటు చేస్తానని చిన్నారెడ్డి హెచ్చరించిన సంగతి తెలిసిందే.

- మిగతా 2వ పేజీలో

## వైసీపీకి తోట త్రిమూర్తులు గుడ్ బై!

జనసేనలో చేరేందుకు నిర్ణయం

భవిష్యత్ రాజకీయాల కోసం అనివార్యం



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ తరుణంలో రాజకీయ పార్టీల్లోకి జంపింగ్లు మొదలుకానున్నాయి. ఎలాగైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధించాలని కూటమి భావిస్తోంది.

- మిగతా 3వ పేజీలో

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదు

భూభారతి సదస్సులు, సాదాబైనామా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

ప్రజలను ఇబ్బంది పెడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు

రూ.230కే సిమెంట్ బ్యాగ్.. పేదల సొంతింటి కల సాకారం

నిజామాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు స్థల పరిశీలన

ఉమ్మడి నిజామాబాద్ లో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన



## కొండా సురేఖ ఔట్?!

**ఆమె స్థానంలో ఎవరు?**

**అప్పుడే రేసులో పదుల సంఖ్యలో ఆశావాహులు**

**బీసీ కోటా నుంచి అధికం**

తెలంగాణ క్యాబినెట్ నుంచి కొండా సురేఖ ఉద్వాసన తప్పదా? ఆమెను మంత్రివర్గం నుంచి తొలగిస్తారా? సీఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చిన వెంటనే నిర్ణయం ఉంటుందా? మరి ఆమె స్థానంలో కొత్తగా ఎవరిని తీసుకుంటారు? తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో దీని పైనే పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. ఇటీవల కొండా సురేఖ అసంతృప్త వ్యాఖ్యలకు తోడు.. ఆమె కుమార్తె సుస్మిత పటేల్ చేసిన కామెంట్స్ తెలంగాణ అధికార పార్టీలో సెగలు పుట్టించాయి.



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** సీఎం రేవంత్ తో పాటు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పై ఆమె వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు. దీనిపై క్రమశిక్షణ కమిటీ నోటీసులు జారీ చేసింది కొండా సురేఖకు. అయితే సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షుడిపై తన కుమార్తె వ్యాఖ్యలను ఖండించకపోగా.. వాటితో తనకు అసలు సంబంధం లేదంటూ తేల్చి చెప్పారు. కనీసం క్యాబినెట్ లో ఉంటూ ముఖ్యమంత్రిపై చేసిన విమర్శలను ఆమె ఖండించలేదు. దీనిపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భగ్గుమన్నారు.

- మిగతా 2వ పేజీలో




## పెట్టుబడులకు తెలంగాణా రాష్ట్రాన్ని వేదికగా ఎంచుకోండి

2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడమే లక్ష్యం

టెక్నాలజీ నుంచి జీవశాస్త్రాల వరకు..అపార అవకాశాలు

అభివృద్ధి... జిల్లాలు, పట్టణాలు, గ్రామాలకు విస్తరించాలి

మంత్రి ఎన్ .ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): తెలంగాణకు రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి... తెలంగాణలోనే ఆవిష్కరించండి. ప్రపంచానికి అవసరమైన పరిష్కారాలను ఇక్కడే ఊహిద్దాం... ఇక్కడే ఆవిష్కరిద్దాం...

- మిగతా 2వ పేజీలో

# ఢిల్లీకి తాకిన వనపర్తి కాంగ్రెస్ పంచాయితీ!

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డికి వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు చిన్నారెడ్డి. వచ్చే ఎన్నికల్లో వనపర్తిలో తానే బరిలో ఉంటానని ప్రకటించారు. ఈ తరుణంలో చిన్నారెడ్డి పై మేఘారెడ్డి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు ఫిర్యాదు చేశారు. చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఆడియో ఆధారాలు, వాయిస్ రికార్డింగ్ లను సైతం ఖర్గేకు సమర్పించారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు సైతం ఫిర్యాదు చేశారు.

**సీనియర్ మోస్ట్ లీడర్..**

వనపర్తి నియోజకవర్గం నుంచి సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు చిన్నారెడ్డి. కాంగ్రెస్ పార్టీలో అత్యంత సీనియర్ నేతగా కూడా గుర్తింపు పొందారు. అయితే మొన్నటి ఎన్నికల్లో మేఘారెడ్డికి అవకాశం కల్పించింది హై కమాండ్. ఆయన విజయం సాధించారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేఘారెడ్డికి, చిన్నారెడ్డికి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోంది. అయితే ఇటీవల సంచలన ఆరోపణలు చేశారు చిన్నారెడ్డి. కాంగ్రెస్ పార్టీ టికెట్ ను మేఘారెడ్డి డబ్బులు ఇచ్చి కొనుక్కున్నారు అంటూ ఆరోపించారు. దీనిపై టిపిసిసి క్రమశిక్షణ కమిటీ స్పందించింది. చిన్నారెడ్డికి నోటీసులు కూడా జారీ చేసింది. మరోవైపు చిన్నారెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే వర్గీయులు గాంధీ భవన్ ఎదుట ఆందోళనకు దిగారు.

**నిరంజన్ రెడ్డితో జత..**

అయితే ఇప్పుడు వనపర్తి నియోజకవర్గం లో జరుగుతున్న రాజకీయం అధికార కాంగ్రెస్ పార్టీలో కొత్త వివాదానికి కారణం అవుతోంది. అయితే ఇక్కడ గులాబీ పార్టీకి బలమైన నేతగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఉన్నారు. ఆయనతో కలిసి చిన్నారెడ్డి తనపై కుట్ర చేస్తున్నారు అంటూ ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆరోపిస్తున్నారు. మరోవైపు చిన్నారెడ్డి సైతం తాను జీవన్ రెడ్డి బాటలో నడుస్తానంటూ ప్రకటన చేశారు. ఈ వివాదం ఇలానే ముదిరితే చిన్నారెడ్డి గులాబీ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు కూడా ప్రచారం నడుస్తోంది. మొత్తానికి అయితే వనపర్తి లో ప్రారంభమైన ఈ విభేదాల పర్వం.. ఇప్పుడు ఢిల్లీకి తాకింది. మరి హై కమాండ్ ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# సిటీ ఆఫ్ డెస్టినీగా విశాఖకు పేరు

(మొదటి పేజీ తరువాయి)

భారత తూర్పు తీరంలో విశాఖ దేశానికే ఆభరణమని అభివర్ణించారు. సిటీ ఆఫ్ డెస్టినీగా విశాఖను పిలుస్తారని బ్రిక్స్ దేశాల మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మహిళలకు అత్యంత సురక్షితమైన నగరాల్లో విశాఖ నగరం అగ్రస్థానంలో ఉందని ఉద్ఘాటించారు. మారిటైమ్ గేట్‌వేగా, టెక్నాలజీ – ఇన్నోవేషన్ హబ్‌గా విశాఖను తీర్చి దిద్దుతున్నట్లు వ్యాఖ్యానించారు. వాటర్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ టూరిజానికి విశాఖలో అపార అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. యువత ఆకాంక్షలకు ప్రతీకగా విశాఖ నగరాన్ని తీర్చి దిద్దుతున్నట్లు పేర్కొన్నారు. భాష, సంస్కృతి, భౌగోళికంగా భిన్నమైనా.. క్రీడలతో బ్రిక్స్ దేశాల ఐక్యత ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. క్రీడలు పోటీ మాత్రమే కాదని... సంస్కృతి, జీవన విధానమని తెలిపారు. యువతలో ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు, యోగా, ధ్యానం వంటివి భారతీయ విధానమని వెల్లడించారు. ఆరోగ్యవంతమైన పౌరులతోనే బలమైన సమాజం ఉంటుందని వివరించారు. క్రీడలతో అ÷-లథెట్లు, కోచ్‌లు, ట్రైనర్లకు ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. స్పోర్ట్స్ టూరిజంతో పెట్టుబడులు, అంతర్జాతీయ ఈవెంట్లకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఏపీలో స్టేట్ అకాడమీలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో సమగ్ర క్రీడా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అమరావతి స్పోర్ట్స్ సిటీ కేంద్రంగా పూర్తి స్థాయి స్పోర్ట్స్ ఎకోసిస్టమ్ వస్తుందని స్పష్టం చేశారు. నెల్లూరు కేంద్రంగా స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్, అపెరల్, టెక్నాలజీ తయారీ కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ వాటర్ స్పోర్ట్స్ డెస్టినేషన్‌గా విశాఖను తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏపీలో ప్రపంచ స్థాయి క్రీడా ఈవెంట్ల నిర్వహణెలి లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. బ్రిక్స్ దేశాలతో క్రీడా భాగస్వామ్యానికి ఏపీ సిద్ధమని వివరించారు. విశాఖ కేంద్రంగా బ్రిక్స్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ప్రతిపాదన చేస్తున్నామని వెల్లడించారు. బ్రిక్స్ దేశాల మధ్య అ÷-లథెట్లు, కోచ్‌ల పరస్పర మార్పిడికి అవకాశం ఉందని చెప్పారు. వాటర్ స్పోర్ట్స్, అంతర్జాతీయ ఈవెంట్లు, స్పోర్ట్స్ టూరిజంలో పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని అన్నారు. నైపుణ్యం కలిగిన యువత, సాంకేతిక వ్యవస్థ, సుదీర్ఘ తీరప్రాంతం ఏపీ బలమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్

## 2026 పోస్టర్ ఆవిష్కరించిన దిల్‌రాజు

హైదరాబాద్: బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'యంగ్ ఫిల్మ్ మేకర్ ఛాలెంజ్ 2026 – సీజన్ 2' పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఎఫ్‌డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, ఎఫ్‌డీసీ ఈడీ కిషోర్ బాబులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిం, పాటల పోటీలు ఉంటాయన్నారు. ఈ సారి కొత్తగా జానపద పాటలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఇన్‌ఫ్లుయెన్సర్ల వీడియోస్, వ్యాసాలు (ఆర్టికల్స్) కు చోటు కల్పించారు. ఈ పోటీ యువ ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా మాట్లాడుతూ ఈ పోటీలు యువతకు భవిష్యత్తులో సినీ రంగంలో అవకాశాలను సృష్టిస్తాయని, సృజనాత్మక కంటెంట్‌కు వేదికగా నిలుస్తాయని తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, పండగలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో ప్రాచుర్యం పొందేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. ఘు చిత్రాల నిడివి 3 నిమిషాలు, పాటల రన్‌టైమ్ 5 నిమిషాలకు మించకూడదు. ఆయా వీడియోలు 4కే రిజల్యూషన్ కలిగి ఉండాలి.

# కొండా సురేఖ ఔట్?!

కొండా సురేఖను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో పాటు మంత్రి పదవి తొలగించాలని డిమాండ్ చేశారు.

**టిపిసిసి క్రమశిక్షణ కమిటీ నోటీసులు..**

ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అయితే టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నోటీసులకు సమాధానం ఇచ్చిన కొండా సురేఖ సీఎం వచ్చిన వెంటనే తేల్చుకుంటామని ప్రకటించారు. దీంతో ఆమె పై వేటు పడడం ఖాయమన్న ప్రచారం నడుస్తోంది. ఒకవేళ ఆమెను మంత్రి పదవి నుంచి తొలగించినా.. పార్టీకి రాజీనామా చేసినా.. ఆమె ఖాళీ చేయబోయే మంత్రి పదవిని ఎలా భర్తీ చేస్తారు అనేది ఇప్పుడు ప్రశ్న. ప్రధానంగా ఆమె బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత. అందుకే ఉమ్మడి వరంగల్ జిల్లా కోటాను దృష్టిలో ఉంచుకొని.. అధిష్టానం పలువురి పేర్లను పరిశీలిస్తోందని ప్రచారం తెరమీదకు వచ్చింది. అయితే ఆశావహులు ఎవరికి వారే తమ ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. కొండా సురేఖ మంత్రివర్గం నుంచి తొలగించిన మరుక్షణం తమకు ఆ పదవి ఇవ్వాలని కోరుతున్న వారు అధికం అవుతున్నారు.

**చాలామంది ఆశలు**

ప్రధానంగా మంత్రి పదవులు పై ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు చెందిన బీసీ ఎమ్మెల్యేలు ఆశలు పెట్టుకున్నారు.



అందులో ఆది శ్రీనివాస్ ముందు వరుసలో ఉండగా.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బసవరాజు సారయ్య సైతం తన ప్రయత్నాల్లో ఉన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఇప్పటికే క్యాబినెట్లో ముగ్గురు ఉన్నారు. అందులో బీసీ సామాజిక వర్గం నుంచి పొన్నం ప్రభాకర్, దళిత సామాజిక వర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్, బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి శ్రీధర్ బాబుకు చోటు దక్కింది. అయితే మరొకరికి చాన్స్ ఇస్తారా లేదా అనేది చూడాలి.

ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య రేసులో ఉన్నారు. ఆయనకు అవకాశం ఇస్తే బీసీ తో పాటు సురేఖ స్థానంలో వరంగల్ జిల్లాకు స్థానం కల్పించినట్టు అవుతుంది. ఎమ్మెల్సీగా ఆయన పదవీకాలం ఈ ఏడాది నవంబర్తో ముగుస్తుంది. కాబట్టి ఆయనకు అవకాశం కష్టమే.

**ప్రతి ఒక్కరూ రేసులో..**

ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి మంత్రులుగా ఉన్నారు. ఇదే జిల్లాకు చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి ఆశిస్తున్నారు. మరోవైపు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదవ్ సైతం మంత్రి పదవి ఆశిస్తున్నారు. ఒకవేళ ఐలయ్యకు ఇస్తే రాజగోపాల్ రెడ్డికి మొండిచేయి తప్పదు. మహబూబ్నగర్ నుంచి వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు మంత్రివర్గంలో ఉన్నారు. ఆ జిల్లా నుంచి సైతం వీర్లపల్లి శంకర్ మంత్రి పదవి ఆశిస్తున్నారు. అయితే ఆలు లేదు చులు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టు.. ఇంకా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించలేదు. అప్పుడే మంత్రి పదవుల రేసులో అంటూ అధికార కాంగ్రెస్లో ప్రచారం మొదలైంది. చూడాలి ఏం జరుగుతుందో..

## మా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నారు

చేసుకున్నారన్నారు. తనను లక్ష్యంగా చేసుకొని అవమాన కరగా వ్యాఖ్యలు చేస్తున్న వారి వెనుక ఉన్న వ్యక్తుల్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవిని కోరారు. కమిటీ నోటీసుకు ఇప్పటికే వివరణ ఇచ్చానని, అయినా పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలు బహిరంగంగా అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ కొనసాగుతున్న సమయంలోనే తనపై బహిరంగంగా విమర్శలు చేయడం సరికాదని, దీన్ని కమిటీ పరిశీలించాలని కోరారు. అవమానకర వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. వెనుక ఉండి వ్యవహారాన్ని నడిపిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచారణ కొనసాగుతుండగానే తనపై బహిరంగ విమర్శలు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తన రాజకీయ భవిష్యత్తుపై తీర్పులు ఇవ్వడం, చర్యలు కోరడం వెనుక ఉద్దేశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. క్రమశిక్షణా కమిటీ స్వతంత్ర నిర్ణయాన్ని ప్రభావితం చేసే ప్రయత్నం జరిగిందా అన్నది పరిశీలించాలని సురేఖ కోరారు. సీనియర్ బీసీ మహిళా నాయకురాలిపై సామూహిక దాడులు జరుగుతున్నా పార్టీ మౌనం వహించడం ఆందోళనకరమని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు. పార్టీ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, మహిళా సాధికారతకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ డిమాండ్ చేశారు. మరోవైపు, మంత్రి సురేఖ లేఖ రాయడానికి ముందు ఈ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. సురేఖ ఇచ్చిన వివరణపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. కుమార్తె వ్యాఖ్యలను ఒక మంత్రిగా ఆమె ఖండించాలని సూచించారు. సహజ న్యాయ సూత్రాల ప్రకారం తనకు సంబంధం లేదని సురేఖ చెబుతున్నారన్నారు. సురేఖ వివరణపై ఎప్పుడు చర్యలు తీసుకుంటామో చెప్పలేమన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె కుమార్తె వ్యాఖ్యలపై కొండా సురేఖ వివరణ చూశామని తెలిపారు.

# కాంగ్రెస్‌లో ఇమడలేరు.. బిఆర్ఎస్‌లో చేరలేరు!



(మొదటి పేజీ తరువాయి)

ఉండబోతుందన్న ఆందోళన వారిని వెంటాడుతుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు అలానే ఉన్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు, తరువాత చాలామంది గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్కు దగ్గరయ్యారు. అప్పట్లో గులాబీ పార్టీ వరుస అపజయాలతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇప్పుడు అనర్హత వేటు పడుతుండడం.. కాంగ్రెస్ పార్టీలో పరిస్థితి చేయి దాటుతుండడంతో వారిలో పునరాలోచన ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

**రకరకాల కారణాలతో ఫిరాయింపు..**

ఎమ్మెల్యేలుగా గెలిచారు కానీ పార్టీ అధికారంలోకి రాలేదు.. అందుకే పట్టు సాధించడానికి కొందరు.. పవర్ సెంటర్ కు దగ్గరగా ఉండడానికి మరికొందరు గులాబీ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి ఫిరాయించారు. దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్ వంటి కీలక నేతలు గులాబీ జెండాను పక్కనపెట్టి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే రెండేళ్లు గడిచేసరికి.. అధికార పార్టీలో చేరి తప్పు చేశామా అనే ఆవేదన వారిలో కనిపిస్తోంది. కాంగ్రెస్ నాయకత్వం ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు అనుకున్న స్థాయిలో రాజకీయ భద్రత కానీ.. న్యాయపరమైన రక్షణ కానీ కల్పించలేక పోయిందని ప్రధాన ఆరోపణ. వారు కాంగ్రెస్లో చేరలేదని చెప్పి అనర్హత వేటు నుంచి తప్పించారు కానీ.. రాజకీయంగా గ్యారెంటీ ఇవ్వలేకపోతున్నారు. పార్టీలో చేరితే రాజభవనం లాంటి గౌరవం ఇస్తాం.. పదవులు కల్పిస్తాం అని నమ్మబలికి పిలుచుకున్న పెద్దలు.. తీరా న్యాయపరమైన అడ్డంకులు ఎదురుకాగానే తమను ఒంటరిని చేశారనే భావన ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేలు బలపడింది.

**దొరకని ప్రాధాన్యత..**

అయితే ఇలా ఫిరాయించిన ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఆయా నియోజకవర్గాల్లో పాత కాంగ్రెస్ నేతలు పట్టు బిగిస్తున్నారు. అలా అని పిలిచిన పెద్దలు గట్టిగా చెప్పడం లేదు. దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోసిన పాత నాయకులు, టికెట్లు ఆశించి భంగపడిన స్థానిక నేతలు ఈ గులాబీ వలసదారులను తమ నియోజకవర్గాల్లో కలుపు కెళ్లేందుకు అస్సలు ఇష్టపడడం లేదు. అందుకే ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక.. భారత రాష్ట్ర సమితికి ముఖం చూపించలేక తీవ్ర మానసికంగా నలిగిపోతున్నారు. ప్రభుత్వం వద్ద తమ పనులు కాకపోవడం.. అధికారులపై పట్టు తగ్గడంతో సొంత కేడర్ కు కూడా న్యాయం చేయలేకపోతున్నారు.

**గట్టి న్యాయపోరాటం..**

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై గులాబీ పార్టీ గట్టిగానే న్యాయపోరాటం చేస్తోంది. ఇటీవల హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. గులాబీ పార్టీ తరఫున బలమైన వాదనలతోపాటు ఆధారాలు చూపించారు న్యాయవాదులు. క్షుణ్ణంగా విచారణ చేపట్టిన హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. సెప్టెంబర్ 16న తీర్పు వెల్లడించనుంది. అయితే కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆధారాలు, సాక్షాలను హైకోర్టుకు అందించడంతో తీర్పు ఎలా ఉంటుందో అన్న ఆందోళన ఫిరాయింపు ఎమ్మెల్యేల్లో కనిపిస్తోంది. ఒకవేళ ప్రతికూల తీర్పు వస్తే మాత్రం ఈ ఎమ్మెల్యేల రాజకీయ భవిష్యత్తు కష్టమే. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# సీఎం విదేశీ పర్యటన బ్రేక్ వెనుక.. ధర్మపురి అరవింద్?!

(మొదటి పేజీ తరువాయి)

అయితే లండన్ పర్యటన వరకు ఓకే కానీ.. అమెరికా పర్యటనకు మాత్రం కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ అభ్యంతరం తెలిపింది. అమెరికా పర్యటన రద్దు చేసుకోవాలని సూచించింది. దీంతో పర్యటనను రద్దు చేసుకున్న సీఎం రేవంత్ ఈనెల 23న తెలంగాణ చేరుకొనున్నారు.

**మీడియాతో సంచలన కామెంట్స్..**

సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన నిలిచిపోవడం వెనుక ధర్మపురి అరవింద్ ఉన్నారన్న ప్రచారం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో బలంగా వినిపిస్తోంది. ఇటీవల ఓ మీడియా సమావేశంలో మాట్లాడారు అరవింద్. తెలంగాణ సీఎం విదేశీ పర్యటనపై సంచలన వ్యాఖ్యలు చేశారు. యాంటీ ఇండియా భావజాలం ఉన్నవారిని అమెరికాలో రేవంత్ కలుస్తున్నారని.. యాంటీ సోషలిస్ట్ భావజాల యూనివర్సిటీలో సీఎం పర్యటన కరెక్ట్ కాదు అని అరవింద్ కామెంట్స్ చేశారు. ఇండియా ఫ్రైమ్ విషయం చిమ్మే వారితో సమావేశాలు నిర్వహించడం సరికాదు అని అభిప్రాయపడ్డారు. అరవింద్ ఈ వ్యాఖ్యలు చేసిన కొద్ది రోజుల్లోనే రేవంత్ అమెరికా పర్యటనకు విదేశీ వ్యవహారాల శాఖ అనుమతి నిరాకరించింది. దీంతో ఇప్పుడు అన్ని వేళ్ళు ధర్మపురి అరవింద్ వైపు చూపిస్తున్నాయి.

**నేడు హైదరాబాద్ కు రేవంత్..**

మరోవైపు తన అమెరికా పర్యటన రద్దు పై సీఎం రేవంత్ సైతం సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే తన టూర్ ను కేంద్రం రద్దు చేసిందని.. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తనకు షాక్ కు గురిచేసింది అంటూ ఒక ప్రకటన విడుదల చేశారు రేవంత్. మరోవైపు సీఎం రేవంత్ అమెరికా టూర్ కు అనుమతి నిరాకరణ పై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వి హనుమంతరావు ఆక్షేపించారు. ఇది ఎంత మాత్రం సరికాదు అని అభిప్రాయపడ్డారు. అయితే ఈ మొత్తం ఎపిసోడ్ వెనుక నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఉన్నారని తెలుస్తుండడం తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో హీట్ పుట్టిస్తోంది. దీనిపై మున్ముందు కాంగ్రెస్ వర్సెస్ బిజెపి అన్నట్టుగా పరిస్థితి మారనుంది. ఈనెల 23న రేవంత్ లండన్ రానున్నారు. వాస్తవానికి ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు సంబంధించి ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే యూకే పర్యటనకు ఓకే చెప్పిన కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అమెరికా పర్యటనకు మాత్రం మొండి చేయి చూపింది.

## డిఎస్సీపై చర్చకు సిద్ధం: జగన్‌కు లోకేశ్ సవాల్

అమరావతి: డీఎస్సీపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఐదోసారి సవాల్ విసిరారు. 'టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చెయ్.. చర్చకు నేను సిద్ధం' అని ఛాలెంజ్ చేశారు. శనివారంవిజయనగరం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పలు కీలక అంశాలపై తెలుగుదేశం పార్టీ కేడర్‌కు దిశానిర్దేశర చేశారు. టీడీపీకి కార్యకర్తలే వెన్నెముక అని లోకేశ్ వ్యాఖ్యానించారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించే బాధ్యత తనదని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి మంచి ఫలితాలు సాధించాలని టీడీపీ కేడర్‌కు మంత్రి లోకేశ్ మార్గనిర్దేశం చేశారు.



# బిజెపికి మంచి తరుణం!

(మొదటి పేజీ తరువాయి)

దారుగా నిలిచిన బిజెపి మాత్రం ఇంతవరకు అధికారాన్ని అందుకోలేకపోయింది. తాజాగా వచ్చిన చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతోంది.

**రాజకీయ విచిత్ర పరిస్థితులు..**

తెలంగాణ సమాజంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. గులాబీ పార్టీ పై ప్రజలకు నమ్మకం సన్నగిల్లింది. అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ సద్వినియోగం చేసుకోలేకపోతోంది. ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో తెలంగాణ ప్రజల ఆదరణను దక్కించుకోవాల్సిన బిజెపి వెనుకబడి పోతోంది. సార్వత్రిక ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీకి సమానంగా సీట్లు సాధించిన బిజెపి.. తరువాత సరైన రాజకీయ ప్రదర్శన కనబరచలేకపోతోంది. అప్పట్లో వచ్చిన పొలిటికల్ మైలేజ్ ను క్షేత్రస్థాయిలో బలంగా మార్చుకోలేకపోతోంది. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటాలు చేయడంలో కూడా బిజెపి వెనుకబాటు కనిపిస్తోంది.



కేవలం ప్రెస్మీట్లతోపాటు ట్వీట్లకే పరిమితం అవుతోంది ఆ పార్టీ. దానిని అధిగమిస్తే మాత్రం ఖచ్చితంగా 2028 అసెంబ్లీ ఎన్నికల్లో బలమైన రాజకీయ పార్టీగా బిజెపి అవతరించే అవకాశం ఉంది.

**క్షేత్రస్థాయిలో బలం..**

భారతీయ జనతా పార్టీకి క్షేత్రస్థాయిలో బలం ఉంది. కానీ నడిపించే నాయకత్వం లేదు. అగ్రనేతల మధ్య సమన్వయం కంటే అంతర్గత విభేదాలు అధికం. ఒక బలమైన నాయకుడిని ముందుకు తెచ్చి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే తెలంగాణ ప్రజల్లో బిజెపి విశ్వాసం పెంచుకునే అవకాశం ఉంది. కానీ అగ్రనాయకత్వం ఆ పని చేయడం లేదు. దీంతో తెలంగాణలో అధికారంలోకి రావాలనుకున్న బిజెపికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి.. అధికార పార్టీపై వ్యతిరేకత ఉంది. ప్రతిపక్ష గులాబీ పార్టీ పై నమ్మకం సన్నగిల్లింది. ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో మాత్రం బిజెపి విఫలం అయింది అని చెప్పవచ్చు. ఇకనైనా గుణ పాఠాలు నేర్చుకొని భారతీయ జనతా పార్టీ జవసత్వాలతో పోరాడితే కచ్చితంగా విజయం మోకరిల్లాల్సిందే..

# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదు

నిజామాబాద్: రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వేను వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏడాదిన్నర లోపు వ్యవసాయ భూములతోపాటు ఆబాదీ ఆస్తుల రీసర్వే పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. శనివారం నాడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నాగారంలోని నిర్మితి కేంద్రంలో ఇందిరమ్మ హౌసింగ్ టవర్స్ కోసం స్థలాన్ని పరిశీలించారు. అలాగే పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఆ తర్వాత డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు అందజేశారు. అనంతరం కలెక్టరేట్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో మంత్రి గారు సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజలను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తే మాత్రం ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. పదేపదే సూచించినా పనితీరులో మార్పు రాని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా అర్జీల పరిష్కారం లో జాప్యం చేస్తున్న తహసీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఞాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం రీ సర్వే చేపడుతోందని తెలిపారు. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో



పాటు ఆబాది ఆస్తుల రీ సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని అన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా, పట్టణం, గ్రామం, గూడెం, తండా అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు. 43వ డివిజన్‌లోని పాముల బస్తీలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి బిల్లులు సకాలంలో అందుతున్నాయా, నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తమ సొంతింటి కలను సాకారం చేసిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారుల సంతోషంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొంటూ, నూతన గృహ ప్రవేశం చేసుకున్న కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వస్త్రాలను బహూకరించారు. చివరి దశలో ఉన్న ఇళ్లను కూడా పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం ఐడీఓసీని ఆనుకుని నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంత్రి పరిశీలించారు. పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిధుల కొరత లేదని, పనులు పూర్తయిన 24 గంటల్లోనే బిల్లులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ భవన సముదాయాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి హౌసింగ్ శాఖకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు.

# పెట్టుబడులకు తెలంగాణా రాష్ట్రాన్ని వేదికగా ఎంచుకోండి

ఇక్కడి నుంచే ప్రపంచానికి అందిద్దాం'అంటూ రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రపంచ వ్యాపార, పారిశ్రామిక, సాంకేతిక రంగాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, నవకల్పనకు వెన్నుదన్నుగా నిలిచే యువశక్తి, పెట్టుబడులకు వేగంగా స్పందించే పారదర్శక ప్రభుత్వం ఈ నాలుగు బలమైన స్తంభాలపై తెలంగాణ ప్రపంచంలోనే అత్యంత పోటీతత్వం కలిగిన పెట్టుబడుల గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో శనివారం జరిగిన 'గ్లోబల్ బిజినెస్ ఎక్సలెన్స్ అండ్ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్-2026'లో ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యోపన్యాసం చేశారు. అభివృద్ధి ప్రస్థానం కేవలం గణాంకాల్లో కనిపించే ఆర్థిక వృద్ధి మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం, యువతకు ఉపాధి కల్పించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, భవిష్యత్ తరాలకు సుస్థిరమైన అభివృద్ధి పునాదులు నిర్మించడం తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 2025?26లో తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (ఉఞాఆఖ) సుమారు రూ. 17.82 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ స్థాయిలో నామమాత్రపు వృద్ధి రేటు 8 శాతంగా ఉండగా, తెలంగాణ 10.7 శాతం వృద్ధి నమోదు చేయడం



రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోని అంతర్గత శక్తికి, విస్తరిస్తున్న అవకాశాలకు నిదర్శనమన్నారు. ఈ వృద్ధిని మరింత వేగవంతం చేస్తూ తెలంగాణను దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తుల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్?2047' దార్శనిక ప్రణాళిక రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తోందని ఉత్తమ్ పేర్కొన్నారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలన్న మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇది కేవలం భారీ ఆర్థిక లక్ష్యం మాత్రమే కాదని, సంపద సృష్టితోపాటు ఆ సంపద ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా సమ్మిళిత అభివృద్ధిని సాధించాలన్న సంకల్పమని వివరించారు. ఈ లక్ష్యసాధన కోసం రాష్ట్రాన్ని పరస్పరం అనుసంధానమైన మూడు ఆర్థిక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే వ్యూహాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని తెలిపారు.

## మీడియా అకాడమీ కార్యకలాపాలు అభినందనీయం

హైదరాబాద్: జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి నైపుణ్యాల పెంపు, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు తెలంగాణ మీడియా అకాడమీ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని దేశంలోని పలు రాష్ట్రాలతో ఏర్పడ్డ ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ ప్రతినిధులు ప్రశంసించారు. ఫెడరే షన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ ప్రతినిధి బృందం శని వారం మధ్యాహ్నం తెలంగాణ మీడియా అకాడమీ భవనాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రతినిధులకు అకాడమీ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అకాడమీ కార్యదర్శి నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు ప్రతినిధి బృందానికి స్వాగతం పలికారు. సందర్భంగా జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అక్రిడిటేషన్ సేవలు, విధి నిర్వహణలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు అందిస్తున్న రూ. 1 లక్ష ఆర్థిక సహాయం, వారి పిల్లలకు అందిస్తున్న ట్యూషన్ ఫీజు సహాయం, అలాగే జర్నలిస్టు కుటుంబాలకు అందిస్తున్న ఇతర సంక్షేమ కార్యక్రమాలను ప్రతినిధులకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం డెస్క్ జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తుండటం పట్ల ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ ప్రతినిధులందరూ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 23,000 మందికి పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేస్తూ, జర్నలిస్టుల వృత్తిపరమైన గుర్తింపు మరియు సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించారు. రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీలు, అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ ప్రతినిధులు ఒక వినతిపత్రాన్ని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.

# వైసీపీకి తోట త్రిమూర్తులు గుడ్ బై!

(మొదటి పేజీ తరువాయి)

ముందుగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని చూస్తోంది. అయితే ఈసారి గతానికి భిన్నంగా ప్రత్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. దీంతో బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది కూటమి. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో ఏకగ్రీవాలు కాకూడదు అని భావిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్. ఈ పరిస్థితుల్లో వైసిపి ధైర్యం పై దెబ్బ తీయాలన్న భావనతో కూటమి ఉంది.. ఆ పార్టీ నుంచి చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇటువంటి తరుణంలో వైసీపీలో కీలక నేతగా ఉన్న తోట త్రిమూర్తులు జనసేనలో చేరుతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

**సుదీర్ఘ నేపథ్యం..**

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం నుంచి సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహించారు తోట త్రిమూర్తులు. అయితే వైసీపీలో ఆయనకు ఆశించిన స్థాయిలో గౌరవం దక్కడం లేదు. అందుకే ఆయన జనసేనలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే తోట త్రిమూర్తులు చుట్టూ ఈ ప్రచారం నడిచింది. కానీ తరువాత ఎందుకో సైలెంట్ అయింది. మళ్లీ ఇప్పుడు మొదలైంది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. కూటమి పట్టు బిగించాలనుకుంటున్న వేళ.. తప్పకుండా త్రిమూర్తుల చేరిక ఉంటుందన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. భవిష్యత్ రాజకీయ అవకాశాల కోసం త్రిమూర్తులు పార్టీ మరక తప్పదు అని తెలుస్తోంది.

**టిడిపి ద్వారా ఎంట్రీ..**

తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయ ఎంట్రీ ఇచ్చారు త్రిమూర్తులు. 1994లో రామచంద్రపురం టిడిపి టికెట్ ఆశించారు. దక్కకపోయేసరికి ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలిచారు. అటు తరువాత మళ్లీ తెలుగుదేశంలో చేరారు.. 1999లో రెండోసారి అదే



నియోజకవర్గంలో నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అయితే 2004లో మాత్రం ఓడిపోయారు. ప్రజారాజ్యం పార్టీలో చేరి 2009లో ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ ఓటమి ఎదురయింది. ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్లో విలీనం చేయడం.. వైసీపీలోకి స్థానిక ఎమ్మెల్యే వెళ్ళిపోవడంతో 2012లో ఉప ఎన్నిక వచ్చింది. ఆ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు త్రిమూర్తులు. 2014 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా మారిపోయారు. విజయం సాధించిన ఆయన 2019లో మాత్రం ఓడిపోయారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్సీ పదవిని పొందారు. అయితే ప్రస్తుతం ఎమ్మెల్సీ పదవీకాలం పూర్తి అవుతుండడంతో జనసేన వైపు వెళ్లేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.

**ఆ ఆలోచనతోనే..**

ఉభయగోదావరి జిల్లాలో మెజారిటీ కాపు నేతలు కూటమి పార్టీ వైపు వెళ్లారు. ఇప్పటికీ ఆ రెండు జిల్లాల్లో జనసేన హవా నడుస్తోంది. త్వరలో నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ప్రచారంలో ఉంది. అందుకే జనసేనలో చేరి బెర్త్ ఖరారు చేసుకోవాలని చూస్తున్నారు. త్వరలో ఆయన జనసేనలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## పవన్ ఆదేశాలతో సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్దేశకత్వంతో శరవేగంగా అడవుల పునరుద్ధరణ కార్యక్రమం కొనసాగుతోంది. డిప్యూటీ సీఎం ఆదేశాలతో జోరుగా సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 20 వేల హెక్టార్లలో 2 కోట్లకు పైగా సీడ్ బాల్స్‌ను అధికారులు వెదజల్లారు. ఈ మేరకు 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్య సాధనలో కీలక అడుగు పడింది. అడవుల పునరుద్ధరణ పక్రియలో డ్రోన్ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. తిరుపతి, అనంతపురం, కర్నూలు, గుంటూరు, రాజమహేంద్రవరం, ఎన్టీఆర్, విశాఖపట్నం జిల్లాల పరిధిలో విస్తృతంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సీజన్‌లో 3 కోట్లకు పైగా విత్తన బంతులు వెదజల్లాలని లక్ష్యంగా అధికారులు తీసుకున్నారు. సీడ్ బాల్స్ విస్తరణ పక్రియ సరికొత్త మైలురాయిని చేరుకున్న సందర్భంగా అటవీశాఖ సిబ్బందితో పాటు ప్రతి ఒక్కరినీ పవన్ కల్యాణ్ అభినందించారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

ఎడిటోరియల్



**దేశంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ధరలతో సామాన్యులు అల్లాడి పోతున్నారు. అయినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరల కట్టడికి కనీస చర్యలు తీసుకోవడం లేదు. ఈ వ్యవహారం తమ పరిధిలో లేదన్నరీతిలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. సొంత ఎజెండాలను ముందుకేసుకుని నడుస్తున్నాయి. ప్రజలు ఏమయితేనేమి అన్న భావనలో పాలకుల తీరు ఉంది. ఎన్నికలప్పుడు మేనేజ్ చేయడం నేర్చుకున్న వారు ఆ తరవాత ప్రజలను పట్టించుకోవడం లేదు. ఎదుటి పార్టీలను బురిడీ కొట్టించడం, నానాయాగీ చేయడం తప్ప పాలన కట్టుతప్పి పోతోంది.**

ప్రధానంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఫైన్ రైస్ కిలో బియ్యం ధర 80 రూపాయలకు చేరింది. ఈ ధరలు మరింత పెరుగుతాయని, వందకు చేరుకుంటుందని అంటున్నారు. ఎల్‌నినోతో ఉత్పత్తి తగ్గిందన్న సాకుతో ధరలు పెంచేశారు. అలాగే ఉప్పులు పప్పులు, నూనెల ధరలు సైతం విపరీతంగా పెరిగాయి. మందుల ధరలు కూడా గుట్టుచప్పుడు కాకుండా పెంచేస్తున్నారు. ఇవన్నీ ఎవరి పరిధిలో ఉందో ప్రజలకు తెలియడం లేదు. ఇక కూరగాయల ధరలు కూడా 60 నుంచి వంద వరకు పలుకుతున్నాయి. అయితే ఎపిలో సబ్సిడీ బియ్యం పథకం ప్రారంభించారు. ఇది పెద్దగా ప్రజామోదం పొందలేదు. పాలకులు సొంత ఎజెండాతో, పార్టీ పరంగా


# ధరల పెరుగుదలను కంట్రోల్ చేసేదెవరు?

విమర్శలు, ప్రతి విమర్శలతో బిజీగా ఉన్నారు. ఎపిలో అప్పుడే ఎన్నికలు వచ్చాయా అన్న రీతిలో వైకాపా, టిడిపి కూటమి పరస్పర విమర్శలు చేసుకుంటున్నాయి. అసెంబ్లీ నడుస్తున్నా అందులో ధరలపై ఎజెండా లేదు. తెలంగాణలో 22ఎ వ్యవహారం ముదిరింది. ప్రజలను రోడ్డుకీడ్చిన రేవంత్ సర్కార్ వారి నుంచి భూములను లాక్కునే ప్రయత్నంలో ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. మంత్రులంతా వసూళ్లలో పడ్డారని, 30 శాతం కమిషన్ ప్రభుత్వం అని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. బిఆర్ఎస్‌ను విమర్శించడంలో కాంగ్రెస్ బిజీగా ఉంది. ఇక బిజెపి వందేమాతరం, డీలిమిటేషన్, కొత్త కార్యవర్గం కూర్పుతో బిజీగా ఉంది. కాంగ్రెస్ పార్టీ బిజెపిని విమర్శించడం, యువతకు క్షమాపణలు చెప్పండి అన్న పనిలో పడింది. మొత్తంగా దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలన్నీ సొంద ఎజెండాతో నడుస్తున్నాయి. అందువల్ల ధరల దాడి వాటికి పట్టడం లేదు. బిజెపి అయితే కేంద్రంలో అధికారంలో ఉన్నా ఈ వ్యవహారాలను చూడడం లేదు. పార్టీలో కొత్త కార్యవర్గం, రానున్న పలు రాష్ట్రాల ఎన్నికలతో తలమునకలుగా ఉంది. తాజాగా నియమించిన నితిన్ నబీన్ టీమ్‌లో మళ్లీ రామ్ మాధవ్‌కు చోటు కల్పించారు.దాదాపు ఆరు సంవత్సరాలుగా బీజేపీకి దూరంగా ఉన్న సిద్దాంతకర్త రామ్ మాధవ్‌కు ఉపాధ్యక్షుడిగా స్థానం కల్పించగా,14 మంది ఉపాధ్యక్షుల్లో 11 మంది, 18 మంది ప్రధాన కార్యదర్శుల్లో 11 మందికి 'సంఘ్' వాసనలు ఉన్నాయని అంటున్నారు. ఎలాంటి సమాచారాన్ని అయినా సత్వరం ప్రచారం చేయగల, ప్రత్యర్థులపై శక్తి సామర్థ్యాలున్న ఐటీ సెల్ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయను 11సంవత్సరాల తర్వాత ఆ పదవి నుంచి తొలగించడం, దుందుడుకు భాషను ప్రయోగించే తేజస్వి సూర్యలాంటి వారిని తప్పించడం వంటివి జరిగాయి. ఒకప్పుడు వెంకయ్య, సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ, అనంతకుమార్ తదితర దిగ్గజ నేతలతో అలరారిన పార్టీ ఇప్పుడు పేలవంగా తయార వుతోంది. నితీన్ నబీ అధ్యక్షుడు అయ్యాక పార్టీ పెద్దగా ప్రభావశీలంగా కనిపించడం లేదు. గడచిన 12 సంవత్సరాల్లో సాధించిన విజయాలు చెప్పుకోవడానికి ఎప్పుడూ మోడీ ముందుంటారు. అయితే అందులో ధరలు తగ్గించగలిగామని ఎప్పుడూ చెప్పలేదు. ధరలపై సమీక్షకు పెద్దగా సమయం కేటాయించ లేదు. తాజాగా ఇప్పుడు దిమాగీ నక్సల్స్ మాటతో మళ్లీ కొత్త చర్చ లేపారు. అయితే మోదీ ఆ పదానికి నిర్వచనం ఇవ్వలేదు. 12 ఏళ్లు నిరాఘాటంగా పాలించిన అనుభవంతో దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పెద్దగా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. కేవలం ఎన్నికలు, గెలుపు అన్న ధోరణిలో పాలనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పరిశీలిస్తే పాలక పార్టీలు ఏవీ కూడా ధరల గురించి మాట్లాడడం లేదు. 80కి కిలో బియ్యం కొనడమెలా ఆలోచించడం లేదు. జిఎస్టీ వసూళ్లు పెరుగుతున్నాయా లేదా అన్నది చూసుకుంటూ మురిసిపోతున్నారు. ప్రజల విషయంలో ఇప్పటికైనా ఆలోచన చేయాలి. ధరల పెరుగుదలను అరికట్టడమెలా అన్నదానిపై దృష్టి సారించాలి. లేకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యంగా మార్కెట్ మారిపోవడం ఖాయం.

**ఏ సార్వభౌమ దేశానికైనా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అనేవి ఒక్కరోజులో పండిన పంట కాదు. శతాబ్దాల నిర్బంధాలపై సాగిన సామూహిక తిరుగుబాటు, వేలాది మంది అమరవీరుల ఉత్తుంగ త్యాగాలు, కోట్లాది భారతీయుల కన్నీటి ధారల ప్రతిరూపమే నేటి స్వరాజ్యం. "భగ్గున ప్రళయించినపుడు వచ్చిందొక విప్లవం... దిక్కులు జ్వలియించి తెచ్చి ఇచ్చింది స్వరాజ్యం" అనే మాట కేవలం ఒక అలంకారిక పదబంధం కాదు.**

# స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఊరికే రాలేదు

## అమరుల త్యాగాలపై పుట్టిన స్వరాజ్యమిది!



అది పరాయి పాలనలో దశాబ్దాల పాటు నలిగిపోయిన అఖండ భారతదేశపు అంతరాత్మ ఘోష. జాతీయవాద ఆవేశం నలుదిక్కులా దావానలంలా వ్యాపించి, సాయుధ మరియు శాంతియుత పోరాటాలు కలసికట్టుగా సాగడం వల్లనే ఈ పుణ్యభూమికి స్వేచ్ఛా వాయువులు లభించాయనేది పచ్చి నిజం. భారత స్వాతంత్ర్య సంగ్రామపు తొలి నిప్పురవ్వ 1857లో రాజుకుంది. మంగళ్ పాండే ధిక్కారం నుంచి ఝాన్సీ లక్ష్మీబాయి కత్తి పట్టిన సమరం వరకు ఆనాటి ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం యావత్ జంబూద్వీపాన్ని ఒకేసారి కుదిపేసింది. ఇది కేవలం సైనిక బ్యారక్‌లకే పరిమితమైన అసంతృప్తి కాదు, శతాబ్దాల పరాయి బానిసత్వానికి వ్యతిరేకంగా సామాన్య ప్రజల నుంచి లేచిన తొలి సామూహిక ఆగ్రహజ్వాల. ఆనాడు బ్రిటిష్ పాలకులు సైనిక బలగాలతో ఈ మంటలను తాత్కాలికంగా అణచివేసినప్పటికీ, భారతీయుల గుండెల్లో రగిలిన స్వేచ్ఛా నిప్పుకణాలు ఎన్నడూ ఆరిపోలేదు. అదే నివురు గప్పిన నిప్పు తర్వాతి తరాల వీరులకు స్పష్టమైన దిక్సూచిగా మారి అప్రతిహత ప్రజా పోరాటానికి గట్టి పునాది వేసింది. భారత స్వరాజ్య సాధన కేవలం అహింసాయుత సత్యాగ్రహాలతోనే సాధ్యపడలేదనేది అక్షర సత్యం. దేశం నలుమూలలా యువశక్తి తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేస్తూ శత్రువును ఎదుర్కొనే సాయుధ మార్గాన్ని ఎంచుకుంది. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి అగ్నిస్ఫులింగాలు ఉరికంబం వైపు నవ్వుతూ సాగుతూ "ఇంక్విలాబ్ జిందాబాద్" అని నినదించిన దృశ్యం నేటికీ ప్రతి భారతీయుడి రక్తాన్ని ఉరకలెత్తిస్తుంది. తుది శ్వాస వరకూ శత్రువుల చేతికి చిక్కకుండా దేశం కోసం ప్రాణం విడిచిన చంద్రశేఖర్ ఆజాద్ అసమాన ధీరత్వం మనకు ఎన్నో పాఠాలు నేర్పింది. అలాగే బెంగాల్ ప్రావిన్స్‌లో ఖుదీరామ్ బోస్, బరీంద్ర కుమార్ ఘోష్, జలియన్ వాలాబాగ్ ఘాతకానికి ప్రతీకారం తీర్చుకున్న ఉధమ్ సింగ్, మహారాష్ట్రలో విప్లవ పితామహుడు వాసుదేవ్ బల్వంత్ ఫడ్కేల త్యాగాలు సదా స్మరణీయం. మాస్టర్ దా సూర్యసేన్ నేతృత్వంలో పాఠశాల, కళాశాల విద్యార్థులు చేసిన చిత్తగాంగ్ ఆయుధాగార దాడి ఆనాటి యువతలోని అచంచల దేశభక్తికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది. వీరి పవిత్ర రక్తతర్పణమే నూతన స్వరాజ్య సూర్యోదయానికి రాజమార్గాన్ని సుగమం చేసింది. ఇదే కాలంలో, అహింస మరియు సత్యం అనే అమోఘమైన ఆయుధాలతో బ్రిటిష్ సామ్రాజ్యవాద పునాదులను మహాత్మా గాంధీ కదిలించారు. సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల ద్వారా కోట్లాది మంది కార్మికులు, కర్షకులు, సామాన్య మహిళలను ఈ స్వాతంత్ర్య సమరంలో క్రియాశీల భాగస్వాములను చేశారు. దండి యాత్రలో ఉప్పు తయారు చేసి ఉప్పు చట్టాలను ధిక్కరించిన తీరు ప్రపంచ దౌత్య దృష్టిని భారత్ వైపు మళ్లించింది. "కరెంగే యా మరేంగే" అనే తీవ్ర నినాదంతో 1942లో ఉవ్వెత్తున ఎగసిన క్విట్ ఇండియా ఉద్యమం బ్రిటిష్ వలస పాలనకు ఆఖరి హెచ్చరికగా నిలిచింది. మరోవైపు సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలోని 'ఆజాద్ హింద్ ఫౌజ్' ద్వారా "మీరు నాకు రక్తాన్నివ్వండి, నేను మీకు స్వేచ్ఛను ఇస్తాను" అని సింహగర్జన చేస్తూ సరిహద్దుల వెలుపల నుంచి సాయుధ దాడులతో బ్రిటిష్ ప్రభుత్వాన్ని వణికించారు. దేశం లోపల సాగిన ప్రజాందోళనలు, వెలుపల నుంచి వచ్చిన అంతర్జాతీయ సైనిక వత్తిడి కలిసి బ్రిటన్ పార్లమెంటును దిగిరాక తప్పని రాజకీయ, సైనిక పరిస్థితికి నెట్టివేశాయి. ఈ అఖండ మహా సంగ్రామంలో తెలుగు నేల పోషించిన పాత్ర అత్యంత అనన్యసామాన్యమైనది. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఏజెన్సీ ప్రాంతంలో రంప విప్లవంతో గిరిజనులను సమీకరించి, ఆధునిక బ్రిటిష్ సైన్యంపై సాంప్రదాయ ఆయుధాలతో చేసిన గెరిల్లా పోరాటం జాతీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడింది. ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నడిపిన చీరాల-పేరాల ఉద్యమం, పుల్లరి పన్నుకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన కన్నెగంటి హనుమంతు త్యాగం, పల్నాడు సత్యాగ్రహం వంటివి ఈ పుడమిపై స్వరాజ్య జ్వాలను నిరంతరం రగిలించాయి. ఈ ఉద్యమాలన్నీ తెలుగువారి ఆత్మగౌరవాన్ని, పోరాట పటిమను చాటిచెప్పాయి. 1947 ఆగస్టు 15న అర్ధరాత్రి వేళ దేశం స్వేచ్ఛా వాయువులు పీల్చినప్పుడు, అది ఏ ఒక్క సిద్ధాంతానికో, కులానికో, మతానికో పరిమితమైన విజయం కాదు. నాడు ఉరికంబం ఎక్కిన వీరులుగానీ, తుపాకీ గుండ్లకు ఎదురొడ్డిన ధీరులుగానీ తాము ఫలానా వర్గానికి చెందినవారమని పోరాడలేదు, భారతీయుడు అనే ఏకైక అస్తిత్వంతో సమైక్యంగా పోరాడారు. కానీ దురదృష్టవశాత్తూ నేటి సమాజం కులాలు, మతాలుగా విడిపోయి అంతర్గత కలహాలతో కొట్టుకుమిట్టాడుతుండటం అత్యంత విచారకరం. అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మితమైన ఈ స్వేచ్ఛను సంకుచిత స్వార్థ రాజకీయాలు, సామాజిక విభజనలు బలహీనపరుస్తున్నాయి. మంగళ్ పాండే రక్తార్పణ నుంచి భగత్ సింగ్ ఉరితాడు వరకు, గాంధీజీ అహింసా మార్గం నుంచి నేతాజీ సైనిక దాడుల వరకు సాగిన సుదీర్ఘ పోరాటంలో అందరి రుధిర ధారలు కలసి ప్రవహించి స్వరాజ్య గంగగా మారాయి. ఆ గంగను నేడు కులమతాల కాలుష్యంతో అపవిత్రం చేయడం ఎంతవరకు న్యాయం? ఈ చారిత్రక సత్యాలను, అమరవీరుల గాథలను స్మరించుకోవడం అంటే కేవలం గతాన్ని కీర్తించడం మాత్రమే కాదు, నాటి ఐక్యతను నేటి సమాజంలో తిరిగి ప్రతిష్ఠించడమే అసలైన కర్తవ్యం. స్వరాజ్యం సిద్ధించిన తర్వాత దేశంలో సుపరిపాలన అందించడం, సామాజిక సమానత్వాన్ని నెలకొల్పడం, ఆర్థిక సుస్థిరతను సాధించడమే ఆ అమరులకు మనం అర్పించే నిజమైన నివాళి. భగ్గున ప్రళయించినపుడు వచ్చిందొక విప్లవం అనే సూక్తి మనకు నిరంతరం గుర్తుచేసేది ఒక్కటే. ఈ స్వేచ్ఛ మనకు అంత సులభంగా రాలేదని గ్రహించాలి. కులమతాల విభేదాలను పక్కనపెట్టి, అంతర్గత శత్రువుల నుంచి దేశ సమగ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. రాబోయే తరాలకు ఆ దేశభక్తి, సమైక్యతా జ్వాలలను అఖండ దీపంగా అందించడమే నేటి పౌరసమాజం చేయాల్సిన ప్రధాన బాధ్యత. నాటి అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, భారతీయులమంతా ఒక్కటే అనే భావనతో ముందుకు సాగినప్పుడే వారు కలలు కన్న ఆదర్శ భారతదేశం సాకారమవుతుంది.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఓట్లు అడగం

**అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు**

**హైదరాబాద్ తరహాలో హౌజింగ్ టవర్స్ నిర్మాణం**

**నిజామాబాద్ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

నిజామాబాద్, : నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి.. ఆ పేరుతో ఓట్లు అడిగే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో పర్యటించిన మంత్రి.. నగరంలో హౌసింగ్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. గృహ ప్రవేశం చేసిన మహిళలకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు చెప్పారు. నిర్మాణ దశలో ఉన్న ఇళ్ల పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కొత్త టెక్నాలజీతో ఇందిరమ్మ మోడల్ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలలో హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణం చేపడతామని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో శ్రీకారం చుట్టామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు 230 రూపాయలకే సిమెంట్ బస్తాఇవ్వడానికి కంపెనీలు ముందుకు వచ్చాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు మంతంరి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం జరిగింది. పట్టణంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్దిదారులకు మంజూరు అంజేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, మరియు గృహనిర్మాణ అంశాల మీద అధికారుతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ షాపింగ్ కాంప్లెక్స్ లో గంగస్థాన్ ఫేజ్ 2 భవనానికి ప్రారంభోత్సవం చేయడం జరిగింది.



నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరైన నూతన తహసీల్దార్ కార్యాలయాల భవనాలతో పాటు నిజామాబాద్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి మరియు గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 6 అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు భూమి పూజ చేయడం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలో సంవత్సరానికి 2 లక్షల చొప్పున ఇండ్లు కట్టి ఉంటే పదేండ్లలో 20లక్షల ఇండ్లు పూర్తి అయ్యేవి. కేవలం 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసింది. 30వేల ఇండ్లను మొండిగోడలతో అసంపూర్తిగా వదిలేసేసింది. నిజామాబాద్ టౌన్ లో కూడ సుమారు 400 ఇండ్లను అసంపూర్తిగా వదిలేస్తే, ప్రజాప్రభుత్వం వచ్చాక వాటికి నిధులు కేటాయించి నివాసయోగ్యానికి అనుకూలంగా ఉండేలా యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేసి, డ్రా పద్దతిలో అర్హులైన పేదలకు ఇండ్లను కేటాయించడం జరిగింది. అదేవిధంగా మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 3 కోట్ల 72 లక్షల 65 వేల చెక్కు అందజేశాము. రాబోయే 20 రోజుల్లో నిజామాబాద్ టౌన్ లో పైలట్ ప్రాజెక్ట్ కింద హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణాలు శ్రీకారం చుట్టబోతున్నాం. సొంత జాగలేని అర్హులైన నిరుపేదలకు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని అన్నారు.

# 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు

**భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్**

హైదరాబాద్: రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి దండుకోగా.. కాంగ్రెస్ హయాంలో అది లక్షలాది ఎకరాలకు చేరిందని విమర్శించారు. హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాత్రికి రాత్రే ప్రైవేటు భూములను 22ఏ జాబితాలో పెట్టి ప్రభుత్వం వేధిస్తోంది. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్న భూములను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారు? ప్రజల వ్యతిరేకతను తప్పించుకోవడం కోసం సీఎం ఇంటిని నిషేధిత జాబితాలో చేర్చారా? ధరణి స్థానంలో వచ్చిన భూభారతి నవ్వులపాలైంది. బీఆర్ఎస్ 10శాతం కమిషన్ తీసుకుంటే.. కాంగ్రెస్ 30 శాతం తీసుకుంటోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఓపెన్ భూములను అమ్మాలని చూస్తున్నారు. ప్రైవేటు భూముల్లో 50శాతం కమిషన్ అడుగుతున్నారు. ప్రభుత్వ భూముల్ని ఎందుకు అమ్ముతున్నారో సమాధానం చెప్పాలి. రియల్ ఎస్టేట్ కంపెనీలను బెదిరించి వాటాలు తీసుకుంటున్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక ఈ భూములపై మళ్లీ పరిశీలన చేస్తాం. ఎమ్మెల్యేకు ఇష్టంలేకపోతే ఆ భూమి 22ఏలోకి వెళ్లిపోతుంది. ఈ భూముల విషయంలో భాజపా లీగల్ సెల్ ప్రజలకు సహాయం అందిస్తోంది. ప్రాముఖ్యతను బట్టి ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తారు. విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ హయాంలో ఉన్న నిబంధనలే ఇప్పుడూ ఉన్నాయని కిషన్ రెడ్డి అన్నారు.

# మాదిగ విద్యార్థులు ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందిపుచ్చుకోవాలి

## అక్టోబర్ 6న హైదరాబాద్‌లో జరిగే ఎంఎస్ఎఫ్.. జాతీయ మహాసభను విజయవంతం చేయాలిలి

### మెదక్, నిజామాబాద్ జిల్లాల ఇన్‌చార్జి బైరపోగు శివకుమార్ మాదిగ పిలుపు




సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 22: మాదిగ విద్యార్థులు ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను అందిపుచ్చుకుని విద్య, ఉద్యోగ రంగాల్లో ముందుకు సాగాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ఇన్‌చార్జి బైరపోగు శివకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. మాదిగ విద్యార్థులు ఎంఎస్ఎఫ్ లో భాగస్వాములు కావాలని కోరారు. సంగారెడ్డి జూనియర్ కళాశాలలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘమైన ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపులో భాగంగా నిర్వహించిన ఈ సమావేశానికి బైరపోగు శివకుమార్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి దేవులపల్లి మహేష్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దాదాపు మూడు దశాబ్దాలుగా సాగిన పోరాటాలను విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వేలాది మంది కార్యకర్తల పోరాటం, త్యాగాల ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ అంశం కీలక దశకు చేరుకుందని పేర్కొన్నారు. 2024 ఆగస్టులో సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ ఉపవర్గీకరణకు రాష్ట్రాలకు అధికారం ఉందని తీర్పు ఇవ్వడం ఈ పోరాటంలో కీలక మలుపుగా నిలిచిందన్నారు.దివ్యాంగుల హక్కులు, పేదలు, వితంతువులు, వృద్ధులు, చిన్నారుల వైద్య సహాయం తదితర సామాజిక అంశాలపై కూడా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు సాగాయని తెలిపారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల జాప్యం, పెండింగ్ బకాయిలు, కళాశాలల్లో సర్టిఫికెట్ల సమస్యలు, ఉద్యోగ అవకాశాల కొరత వంటి సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని బైరపోగు శివకుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థులు చదువుతో పాటు రాజ్యాంగ హక్కులు, సామాజిక న్యాయం, రిజర్వేషన్లు, విద్యా--ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా మాదిగ విద్యార్థులు ఐక్యంగా ఉండి విద్య, ఉద్యోగ, సామాజిక అభివృద్ధి రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 6న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఎంఎస్ఎఫ్ జాతీయ మహాసభకు మాదిగ విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ సంగారెడ్డి అధ్యక్షుడు మైసగల్ల బుచ్చేంద్ర మాదిగ, బక్కొల్ల శివశంకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ అనుబంధ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ బత్తుల గణపతికి ఘన నివాళి





## అతని సేవలు కార్మిక ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి

### సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: సీపీఎం పార్టీ సభ్యుడిగా, సీఐటీయూ విద్యుత్ శాఖ నాయకుడిగా కామ్రేడ్ బత్తుల గణపతి కార్మిక వర్గ హక్కుల కోసం నిరంతరం పోరాడిన యోధుడని సిపిఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కొనియాడారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడు పేట టీచర్స్ కాలనీలోని సీఐటీయూ సీనియర్ నాయకులు, సిపిఎం పార్టీ సభ్యులు అమరజీవి కామ్రేడ్ బత్తుల గణపతి అంత్యక్రియలకు ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కామ్రేడ్ బత్తుల గణపతి నిఖార్సైన కమ్యూనిస్ట్ యోధుడని, విద్యుత్ శాఖ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి, కార్మిక ఉద్యమానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పేదలు, కార్మికుల పక్షాన నిలబడి తన జీవితాన్ని ఉద్యమాలకు అంకితం చేసిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడిగా బత్తుల గణపతి గుర్తుండిపోతారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కార్మిక హక్కుల సాధన కోసం మరింత బలంగా ఉద్యమించాలని సీపీఎం, సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు.అమరజీవి కామ్రేడ్ బత్తుల గణపతి సేవలు, త్యాగాలు కార్మిక ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవి కుమార్, మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు బత్తుల హైమావతి, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, సీఐటీయూ కళ్యాణం వెంకటేశ్వరరావు, రాజారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, మాదినేని రమేష్, తుమ్మ విష్ణు, మచ్చా రంగయ్య, వై.విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్,నంద్ర ప్రసాద్, ఊరడి సుదర్శన్ రెడ్డి, ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, నందిగామ కృష్ణ, ఏటుకూరి ప్రసాద్, కస్తాల ఆంటోనీ, కుమ్మరికుంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595

# స్వయంకృషితో మెట్టు మెట్టు ఎదిగి మెగాస్టార్‌గా నిలిచిన చిరంజీవి ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

### కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్



కూకట్‌పల్లి, ఆగస్టు 22 (క్రైమ్ మిర్రర్) : చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో కూకట్‌పల్లి రమ్య గ్రౌండ్‌లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు మెగా బ్లడ్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మహామహులైన ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి దిగ్గజాలు సినీ రంగాన్ని ఏలుతున్న సమయంలో చిరంజీవి తన స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ, తన ప్రత్యేకమైన నటనతో తెలుగు సినీ పరిశ్రమలో కొత్త ఒరవడిని సృష్టించారని అన్నారు. చిరంజీవి ని కేవలం ఒక నటుడిగా మాత్రమే చూడకూడదని, ఆయన చేసిన అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా అనేకమందికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడిన ఘనత చిరంజీవి కి దక్కుతుందని తెలిపారు. ఎటువంటి సినీ నేపథ్యం లేకుండా తన ప్రతిభ, కృషి, పట్టుదలతో అగ్ర నటుడిగా ఎదిగి మెగాస్టార్‌గా కోట్లాది మంది అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకున్న చిరంజీవి జీవిత ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని బండి రమేష్ గారు పేర్కొన్నారు. ఆయన సినీ రంగంలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా కూడా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమాన సంఘాలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గంధం రాజు, రంగమోహన్, సాయిబాబా చౌదరి, అరవింద్ రెడ్డి, తూము మనోజ్, ఎల్. రాజా, నళిని కాంత్, శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాస్, మస్తాన్ రెడ్డి, శివ చౌదరి, హరి ప్రసాద్ నాయుడు, గోపాల్ చౌదరి, కామినేని వాసు, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధుల సంక్షేమానికి న్యాయ సేవా సంస్థ అండ

### చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. మధుసూదన్‌రావు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి : వృద్ధాప్య దశలో ఉన్నవారికి ఆత్మీయత, భరోసా ఎంతో అవసరమని, వృద్ధులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి న్యాయ సేవా సంస్థ అండగా ఉంటుందని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. మధుసూదన్‌రావు అన్నారు. ప్రపంచ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో శనివారం కల్వకుర్తి పట్టణంలోని డీడబ్ల్యూఓ, పీబీఎస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో పాటలు పాడించి, సరదాగా గడుపుతూ ఉత్సాహపరిచారు. వృద్ధులు ఒంటరితనానికి గురికాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా జీవించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. వృద్ధులకు ఏవైనా సమస్యలు లేదా సహాయం అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని, న్యాయ సేవా సంస్థ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని మధుసూదన్‌రావు హామీ ఇచ్చారు. అనంతరం వృద్ధులకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. పవన శేషసాయి, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు పెరుమాళ్ల వెంకటయ్య, ఆర్డినేటర్ బి. పద్మ, వృద్ధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో ఎస్ఓటీ, పోలీసుల సంయుక్త తనిఖీలు

### 22 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం...అదుపులోకి నలుగురు నిందితులులి



కుత్బుల్లాపూర్, ఆగస్టు 22 (క్రైమ్ మిర్రర్) : మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం ఎస్ఓటీ కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భారీగా గంజాయి చాక్లెట్లు పట్టుబడ్డాయి.

జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మహాదేవపురం ప్రాంతంలో నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న సుమారు 22 కిలోల గంజాయి చాక్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో జగద్గిరిగుట్టకు చెందిన ముగ్గురు పురుషులు, మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన ఓ మహిళ కలిపి మొత్తం నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి చాక్లెట్లను ఎక్కడి నుంచి తీసుకువచ్చారు? ఎక్కడికి తరలిస్తున్నారు? ఈ అక్రమ రవాణా వెనుక ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు కొనసాగిస్తున్నారు.

## అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు...

క్రైమ్ మిర్రర్ మాదాపూర్ : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం క్రాంతి కూచిపూడి నాట్యాలయ బృందం శ్రీమతి క్రాంతి నారాయణ ఆధ్వర్యం లో వారిశిష్య బృందం "భామ విజయం" సీత ఒక పురాతన ప్రేమ కథ నృత్య రూపకాన్ని ప్రదర్శించారు.సీత చరితాన్ని అశోక వనం లో మొదలు పెట్టి బాల్య సంఘటనలు, కల్యాణ ఘట్టాలు, వనవాస విశేషాలు, రావణ అపహరణ సంఘటనలను శ్రీమతి క్రాంతి గారు వారి బృందం తో చక్కని ప్రదర్శన ఇచ్చారు. నకిరేకల్ ఎం ఎల్ ఏ శ్రీ వేముల వీరేశం , డాక్టర్ ఎల్ వి గంగాధర శాస్త్రి , కళారత్న డాక్టర్ ఎస్ పి భారతి, డాక్టర్ మమతా రఘువీర్ ఆచంట, శ్రీమతి సత్య వాణి, ప్రసాద్ అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.˘వాణా, విక్రయం, వినియోగానికి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని తెలిపారు. ఎస్ఓటీ కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట పోలీసులు సమన్వయంతో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో 22 కిలోల గంజాయి చాక్లెట్లు పట్టుబడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



# ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మామిళ్ళ శ్రీనాథ్ రెడ్డి, చింతల రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నిక

**కొదుమూరులో జరిగిన ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా మహాసభలో 21 మందితో నూతన ఆఫీస్ బేరర్స్, 69 మందితో కౌన్సిల్ ఏకగ్రీవంగా ఎన్నిక**

**జిల్లా మాజీ కార్యదర్శి కొండపర్తి. గోవిందరావు వెల్లడి.. బిజెపి, కాంగ్రెస్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలి, నిరుద్యోగ భృతి ఇవ్వాలి**

**రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వల్లి ఉల్లా ఖాద్రీ డిమాండ్.. ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలో 17 తీర్మానాల ఆమోదం, బలమైన పోరాటాలతో యువజనోద్యమాని నిర్మిస్తాం**

**ఏఐవైఎఫ్ నూతన జిల్లా కార్యదర్శి చింతల రమేష్.. విలేకర్ల సమావేశంలో నేతల వెల్లడి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** అఖిల భారత యువజన సమాఖ్య(ఏ.ఐ.వై.ఎఫ్) ఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మామిళ్ళ. శ్రీనాథ్ రెడ్డి, చింతల. రమేష్ లు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మధోజు. శ్రావణ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా అబ్బూరి. మహేష్ లతో పాటుగా, 21 మందితో నూతన జిల్లా ఆఫీస్ బేరర్స్, 69 మందితో జిల్లా కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా మాజీ కార్యదర్శి కొండపర్తి. గోవిందరావు వెల్లడించారు. స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సమితి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వల్లి ఉల్లా ఖాద్రీ, జిల్లా మాజీ కార్యదర్శి కొండపర్తి. గోవిందరావు, జిల్లా కార్యదర్శి చింతల.రమేష్ పాల్గొని మాట్లాడారు. బిజెపి, కాంగ్రెస్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలుపై దేశ వ్యాప్తంగా ఏఐవైఎఫ్ సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతాం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వల్లి ఉల్లా ఖాద్రీ. ఏఐఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వల్లి ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ దేశంలో మోదీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి లు నిరుద్యోగులకు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందాయని ఆయన దుయ్యబట్టారు. నిరుద్యోగ యువతకు ఎన్నికల కంటే ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక హామీలను ఇచ్చి మభ్య పెట్టి నేడు యువతను విస్మరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




బిజెపి, కాంగ్రెస్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలుపై వ్యాప్తంగా సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతున్నామని ఆయన పిలుపునిచ్చారు. పాలకులు ఇచ్చిన హామీల అమలుకై యువత ప్రశ్నించాలి ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి కొండపర్తి. గోవిందరావు పిలుపు. పాలకులు ఎన్నికలలో యువతను వారి రాజకీయ లబ్ధికోసం వాడుకొని హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్నారని ఆయన తెలిపారు. ఆగస్టు 21న చింతకాని మండలం కోదుమూరు గ్రామంలో అత్యంత ఉత్సాహ పూరితంగా ఘనంగా ఏఐవైఎఫ్ జిల్లా 25వ మహాసభను, యువజన ప్రదర్శనను నిర్వహించామని,జిల్లా వ్యాప్తంగా ఒక నగర,పట్టణ 17 మండల మహాసభలను నిర్వహించుకోని 816 మంది ప్రతినిధులతో జిల్లా మహాసభ జరిగిందని ఆయన తెలిపారు. యువజన పిపాలకులు ఇచ్చిన హామీల అమలుకై యువత ప్రశ్నించాలని ఏఐవైఎఫ్ జిల్లా మాజీ



కార్యదర్శి కొండపర్తి. గోవిందరావు పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలో 17 తీర్మానాల ఆమోదం, జిల్లాలో బలమైన పోరాటాలతో యువజనోద్యమాని నిర్మిస్తాం.. జిల్లా కార్యదర్శి చింతల రమేష్ ఆగస్టు 21న తేదీన చింతకాని మండలం కొదుమూరు గ్రామంలో జరిగిన జిల్లా మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగ సమస్య పరిష్కారం, డ్రక్స్ వంటి చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా, అమ్మాయిలకు మహిళలు భద్రత కల్పించాలని అనేక రకాల సమస్యలపై మహాసభలలో సుధీర్ఘంగా చేర్చించి ఏకగ్రీవంగా 17 తీర్మానాలను ఆమోదించడం జరిగిందని, భవిష్యత్ లో తీర్మానాల అమలుపై కార్యాచరణ చేసి జిల్లో బలమైన పోరాటాలను నిర్వహించి బలమైన ఏఐవైఎఫ్ యువజనోద్యమని నిర్వహిస్తామని నూతనశీగా ఎన్నికైన ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల.రమేష్ తెలిపారు.



# ప్రమాదాల వేళ రక్షణ కవచంగా హెల్మెట్లు

**మర్రిగూడలో ఈఎల్వీ ఫౌండేషన్ సేవా కార్యక్రమం**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, నిరంతరం ముందుండే విలేకరుల భద్రతపై దృష్టి సారిస్తూ, ఈఎల్వీ భాస్కర్ ఫౌండేషన్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. మర్రిగూడలోని భారత్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో, స్థానికంగా పనిచేస్తున్న పలువురు విలేకరులకు ఉచితంగా హెల్మెట్లను అందజేశారు. రహదారులపై వార్తా సేకరణ కోసం నిత్యం తిరిగే జర్నలిస్టులకు, రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మర్రిగూడ మండల కోఆర్డినేటర్ ఐతగోని నరసింహ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వర్గాలకు, అవసరమైన సమయంలో అండగా నిలవడమే ఈఎల్వీ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఈ సేవా కార్యక్రమాలను కేవలం ఒక ప్రాంతానికే పరిమితం చేయకుండా, మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలకు విస్తరించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

**పేద విద్యార్థులు, అనారోగ్య బాధితులకు చేయూతే లక్ష్యం.**

ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరమవుతున్న, విద్యార్థులకు సహాయం చేయడంతో పాటు అత్యవసర వైద్య సాయం అవసరమైన నిరుపేదలకు ఆర్థికంగా, అండగా నిలిచేందుకు ఫౌండేషన్ ముందుకు వస్తుందని నరసింహ గౌడ్ తెలిపారు. ముఖ్యంగా పక్షవాతంతో బాధపడుతున్న పేద రోగులను గుర్తించి మెరుగైన వైద్యం అందించే బాధ్యతను తీసుకున్నామని చెప్పారు. అవసరమైన రోగులను ప్రతి 15 రోజులకు ఒకసారి కర్ణాటకలోని నిపుణులైన వైద్యుల వద్దకు తీసుకెళ్లి ఉచితంగా చికిత్స అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న నిరుపేదల సమాచారం అందితే, ఫౌండేషన్ ప్రతినిధులు నేరుగా వారి వద్దకు చేరుకుని పరిస్థితిని బట్టి అవసరమైన సహాయం అందిస్తారని తెలిపారు. పేదరికం, అనారోగ్యం కారణంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సాధ్యమైనంత మేర చేయూతనివ్వడమే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# సురవరం ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి




**సంస్థాన్ నారాయణపురం, క్రైమ్ మిర్రర్:-** సురవరం సుధాకర్ రెడ్డి ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు శనివారం నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సురవరం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం విద్యార్థి దశ నుండి పోరాటపటిమ అలవర్చుకొని ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శిగా ,ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో యువజన సమస్యలపై నిత్యం పోరాడేవారని యువజన విద్యార్థి నాయకునిగా అనేక దేశాల్లో పర్యటించి యువత ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రపంచ వేదికల మీద మాట్లాడినారని ,18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించాలని పోరాడి సాధించడం జరిగింది. అదేవిధంగా పార్లమెంటు సభ్యులుగా యూపీఏ హయాంలో అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపొందించి పేదలను ఆదుకోవాలని , ఆహార భద్రత చట్టాన్ని అమలుచేసి దేశంలో ఉన్న నిరుపేదలను , వ్యవసాయ కార్మికులను ఆదుకోవడం కోసం ఈ యొక్క పథకాన్ని రూపకల్పన చేయడంలో ప్రముఖ పాత్ర పోషించి నారు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడం కోసం నిరంతరం శ్రమించారు. నమ్మిన సిద్ధాంతం కోసం విద్యార్థి సంఘం నుంచి మొదలైన ఆయన ప్రస్థానం జాతీయ కార్యదర్శి వరకు ఒకే పార్టీలో ఉంటూ నిరాడంబరమైన జీవితాన్ని గడిపారని నేటి యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాడాలని ఆయన కోరారు ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ గారు, మండల కార్యవర్గ సభ్యులు వీరమల్ల యాదయ్య , మహ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య, పందుల యాదగిరి, కొర్ర లాలు, కొర్ర లచ్చిరాం, పబ్బు మారయ్య, పల్లె రాములు , కందుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.


# జర్నలిస్ట్ కుటుంబంపై హత్యాయత్నం

**నిందితుడు మధువంశీ కృష్ణ రావు అరెస్టులో ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి?**

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దళిత జర్నలిస్ట్ కుటుంబంపై జరిగిన హేయమైన దాడిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. చిట్యాల మండల కేంద్రానికి చెందిన పుల్ల రవి మాదిగ జర్నలిస్ట్ కుటుంబంపై హత్యాయత్నానికి పాల్పడిన ప్రధాన నిందితుడు ముఖ్యరాల మధువంశీ కృష్ణ రావును వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ, ఎస్టీ, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సాపురం రవీందర్ ప్రభుత్వాన్ని మరియు పోలీసు శాఖను నిలదీశారు.

**ప్రధాన డిమాండ్లు మరియు విమర్శలు**

ఏ-01 అజ్ఞాతంలోకి.. మిగతా వారు మాత్రం?: ఈ కేసులో ఏ-02, ఏ-03, ఏ-04 నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నప్పటికీ, అసలైన సూత్రధారి అయిన ప్రధాన నిందితుడు ఏ-01 మధువంశీ కృష్ణ రావును ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం వెనుక పెద్ద మతలబు ఉందని నేతలు ఆరోపిస్తున్నారు. పోలీసు-రాజకీయ కుమ్మక్కు: పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసిన నేతలు, "పోలీసులు, రాజకీయ నాయకులు ఒక్కటైతే రాష్ట్రంలో దళితుల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. స్థానిక అధికారి హస్తం: మధువంశీ కృష్ణ రావు అరెస్టు కాకపోవడానికి అక్కడ పనిచేస్తున్న ఒక స్థానిక పోలీస్ అధికారి ప్రత్యక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఐపీఎస్ అధికారితో విచారణ: స్థానిక పోలీసుల పక్షపాత వైఖరిపై నమ్మకం లేనందున, ఈ పూర్తి కేసు విచారణను వేరే సమర్థుడైన ఐపీఎస్ అధికారి చేత జరిపించి, పరారీలో ఉన్న ప్రధాన నిందితుడిని వెంటనే



కటకటాల వెనక్కి నెట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, జర్నలిస్ట్ వర్కింగ్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు స్వామి, ఉపాధ్యక్షుడు గంగాధర మధుసూదన్ తదితరులు పాల్గొని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను తీవ్రంగా తప్పుబట్టారు. హెచ్చరిక: దళిత జర్నలిస్ట్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మరియు ప్రధాన నిందితుడు మధువంశీ కృష్ణ రావును అరెస్టు చేసే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ఘటనలపై పోలీసు శాఖ తక్షణమే స్పందించి నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ కేసులో తదుపరి విచారణ ఎలా సాగనుందనే దానిపై స్థానికంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.



# మూసాపేట్ హెచ్.పి రోడ్డు భూములను 22-ఏ నుండి తొలగించాలి

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి వినతిపత్రం**

**కూకట్ పల్లి, ఆగస్టు 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ పటేల్ నగర్ (హెచ్.పి రోడ్డు) ప్రాంతంలోని తమ భూములను 22-ఏ (నిషేధిత జాబితా) నుండి తొలగించాలని కోరుతూ మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక నివాసితులు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ని కలిసి వినతిపత్రం సమర్పించారు. మూసాపేట్ పటేల్ నగర్ (హెచ్.పి రోడ్డు) లో అనేక సంవత్సరాల క్రితం పట్టా భూములు కొనుగోలు చేసి నివాసం ఏర్పాటు చేసుకున్న ఇళ్ళను 22-ఏ జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు, బ్యాంక్ రుణాలు, నిర్మాణ అనుమతులు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రావణ్ కుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూములకు సంబంధించిన అన్ని రకాల హక్కు పత్రాలు స్థానికుల వద్ద ఉన్నాయని, వీటిని పరిశీలించి తక్షణమే 22-ఏ నుండి తొలగించేలా సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తూము జగదీష్, తూము మల్లేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, ఆంజనేయులు ,రాకేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేగాస్టార్ చిరంజీవి 71 వ పుట్టినరోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**




**కూకట్ పల్లి, ఆగస్టు 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజక వర్గం, కెపిహెచ్బి కాలని 9 వ ఫేస్ లో మెగా అభిమానులు మహేష్, శేషాద్రి నాయుడు ఆధ్వర్యంలో అందరివాడు పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా జరిగిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మరెడి ప్రేమ కుమార్ పాల్గొని మెగా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిరంజీవి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయుకులు కొల్లా శంకర్, వేముల మహేష్, పోలేబోయిన శ్రీనివాస్, అశోక్, మాదాసు గంగాధర్, మెగా స్టార్ చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

# రూపారెడ్డి కుటుంబాన్ని పరమర్శించిన ట్రస్మా సభ్యులు

**విద్యార్థులను సన్మార్గంలో నడిపించడంలో ప్రస్తుత సమాజంలోని అందరూ విఫలం**

**ప్రస్తుతం ఉన్న సోషల్ మీడియా ప్రభావం వల్ల విద్యార్థుల్లో పెడ ధోరణులు పడుతున్నారు**

**ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి**



**కూకట్ పల్లి, ఆగస్టు 22 (క్రైమ్ మిర్రర్) :** విద్యార్థి చేతిలో దారుణంగా హత్య గురైన రూపా రెడ్డి కుటుంబాన్ని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల సంఘం ( ట్రస్మా) ప్రతినిధులు పరామర్శించారు. తురక యంజాల్ లోని తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ ఓ ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థుల దాడిలో మృతి చెందడం విచారకరమన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించడంలో ప్రస్తుత సమాజంలోని అందరూ విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రమశిక్షణ నేర్పించడంలో అటు తల్లిదండ్రులు పిల్లల్ని పట్టించుకోకపోవడం వల్లనే వారు చెడు మార్గాల్లో ప్రయాణిస్తున్నారని ఆందోళన చెందారు. ప్రస్తుతం ఉన్న సోషల్ మీడియా ప్రభావం వల్ల విద్యార్థుల్లో పెడ ధోరణులు, విపరీత ధోరణులు రోజుకు పెరిగిపోతున్నాయని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించినట్లయితే పిల్లల్ని చిన్నతనం నుంచే సన్మార్గంలో నడిపించే అవకాశం ఉంటుందని తెలిపారు. కానీ తల్లిదండ్రుల అతి గారాభం వల్ల అది సాధ్యపడటం లేదన్నారు. గంజాయి మత్తు పదార్థాల నివారించడంలో ప్రభుత్వ యంత్రాంగం పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత రోజుల్లో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా మార్కెట్లో దొరుకుతుందని వాటికి బానిసై పిల్లలు పాడవుతున్నారని ఆవేదన చెందారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి కె.శ్రీకాంత్ రెడ్డి, నాయకులు రాణి, వి.సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ లతో పాటు కొండా మల్లేపల్లి ట్రస్మా సభ్యులు, నల్గొండ ట్రస్మా సభ్యులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఘనంగా అయ్యప్ప మంత్రదీక్ష...

# మంత్రోపదేశ మహోత్సవం

### తొలిసారిగా కేరళ తాంత్రిక సంప్రదాయంలో అయ్యప్ప పూజా భక్తుల సమ్మేళనం

### కేరళ తంత్ర సంప్రదాయంలో రెండు రోజుల ఆధ్యాత్మిక కార్యక్రమం

### సెప్టెంబర్ 6వ తేదీన ప్రస్తుతం ఇప్పటికే శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్ తరగతులు

### సెప్టెంబర్ 7వ తేదీన మంత్రోపదేశం తీసుకునేందుకు నమోదు చేసుకున్న ఔత్సాహికులు

### మంత్రోపదేశం తీసుకునేందుకు సెప్టెంబర్ 4వ తేదీలోపు నమోదు చేసుకోవాలి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 22 (క్రైమ్ మిర్రర్) :** అయ్యప్ప స్వామి భక్తులకు ఆధ్యాత్మికంగా విశిష్టమైన అవకాశాన్ని కల్పించే ఉద్దేశంతో కేరళ తంత్ర సంప్రదాయ అయ్యప్ప మంత్రదీక్ష, మంత్రోపదేశ మహోత్సవాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు కే. నిరంజన్ రావు తెలిపారు. సంప్రదాయబద్ధమైన తాంత్రిక విధానాలు, పూజలు, హోమాలు, మంత్రోపదేశం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఈ మహోత్సవాన్ని నగరంలో తొలిసారిగా కేరళ సంప్రదాయబద్ధమైన అయ్యప్ప పూజా విధానాలను అభ్యసించిన భక్తుల భారీ సమ్మేళనంతో రెండు రోజుల పాటు (సెప్టెంబర్ 6, 7 తేదీల్లో) నిర్వహించనున్నారు. ఈ రెండు రోజుల భక్తుల సమ్మేళనంలో కేరళ ప్రభుత్వ గుర్తింపు పొందిన చెంగన్నూర్ మంత్ర విద్యాపీఠంకు చెందిన తాంత్రిక గురుకులంలో ప్రామాణిక ఆలయ పూజా విధానాలు, ఆచారాలను అభ్యసించిన అయ్యప్ప భక్తులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పవిత్రమైన అయ్యప్ప మంత్రోపదేశం (ఆధ్యాత్మిక దీక్ష) కూడా నిర్వహించనున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేరళకు చెందిన ప్రముఖ తంత్ర గురువు, మంత్ర విద్యాపీఠం అధిపతి బ్రహ్మశ్రీ టి.డి.పి. నంబూద్రి గురూజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, తాంత్రిక సంప్రదాయబద్ధమైన అయ్యప్ప ఆరాధనా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కేరళ ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా అయ్యప్ప స్వామి పూజా విధానాలను భక్తులకు మరింతగా పరిచయం చేయడం, ఆధ్యాత్మిక అవగాహన పెంపొందించడం ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. గురువు సన్నిధిలో సంప్రదాయ విధానాలను అనుసరిస్తూ శ్రీ అయ్యప్ప స్వామి ఆరాధన, మంత్రదీక్ష, మంత్రోపదేశం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించడంతో పాటు అయ్యప్ప ఆరాధనా విధానాలపై అవగాహన కల్పించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

**రెండు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు**

మొదటి రోజు సెప్టెంబర్ 6, 2026 ఆదివారం వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.



ఉదయం ప్రస్తుతం ఇప్పటికే శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ కార్యక్రమం, అనంతరం అయ్యప్ప భజన కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులు సమయానికి హాజరై కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. రెండో రోజు సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం ప్రధానంగా మంత్రోపదేశం తీసుకునేందుకు నమోదు చేసుకున్న ఔత్సాహికులకు అయ్యప్ప మంత్రోపదేశ మహోత్సవం నిర్వహించనున్నారు. మంత్రోపదేశం తీసుకునేందుకు సెప్టెంబర్ 4వ తేదీ లోపు నమోదు చేసుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం ప్రారంభమయ్యే మంత్రోపదేశం కార్యక్రమం మధ్యాహ్నం వరకు కొనసాగనుంది. మంత్రదీక్ష, మంత్రోపదేశంతో పాటు సంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**ఆధ్యాత్మిక అనుష్ఠానాలకు ప్రత్యేక ప్రాధాన్యం**

ఈ మహోత్సవంలో భాగంగా మహాగణపతి హోమం, పితృ వందనం, పూజా కార్యక్రమాలు, కలశ పూజ, అభిషేకం, మాతృ వందనం, మంత్రోపదేశం, భిక్షాకరణం తదితర ధార్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. మహాగణపతి హోమం ద్వారా కార్యక్రమానికి విఘ్నాలు తొలగి శుభప్రదమైన వాతావరణం ఏర్పడాలని ప్రార్థనలు చేయనున్నారు. పితృ వందనం ద్వారా పూర్వీకులను స్మరించుకోవడం, పూజా కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మిక శ్రద్ధను పెంపొందించడం, కలశ పూజ--అభిషేకం ద్వారా సంప్రదాయ ఆచారాలను నిర్వహించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వివరించారు. అలాగే అయ్యప్ప స్వామి భక్తులు గురువు మార్గదర్శకత్వంలో మంత్రోపదేశాన్ని స్వీకరించి తమ ఆధ్యాత్మిక సాధనను కొనసాగించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

**హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్వహణ**

ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని గుడ్ల పోచంపల్లి లో ఉన్న ఏవిఆర్ కన్వెన్షన్ హాల్ నిర్వహించనున్నారు. హైదరాబాద్‌తో పాటు వివిధ రాష్ట్రాలు, తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప భక్తులు, స్వాములు కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పరిమిత సంఖ్యలో వసతి సదుపాయం కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సుమారు 30 మంది వరకు వసతి కల్పించే అవకాశం ఉన్నందున ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

**సంప్రదాయబద్ధమైన మంత్రదీక్షకు అవకాశం**

అయ్యప్ప స్వామి ఆరాధనలో గురువు మార్గదర్శకత్వానికి, మంత్రదీక్షకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. కేరళ తంత్ర సంప్రదాయ పద్ధతులను అనుసరించి నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా భక్తులు సంప్రదాయ ఆధ్యాత్మిక విధానాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మంత్రదీక్ష తీసుకోవాలనుకునే భక్తులు, అయ్యప్ప స్వామి ఆరాధనలో మరింత లోతైన ఆధ్యాత్మిక సాధన చేయాలనుకునే వారు, స్వాములు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

**భక్తులకు నిర్వాహకుల పిలుపు**

అయ్యప్ప స్వామి భక్తులు, స్వాములు, ఆధ్యాత్మిక సాధకులు కార్యక్రమంలో పాల్గొని గురువుల ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, నమోదు, వసతి ఇతర వివరాల కోసం ముందుగా నిర్వాహకులను సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు నిర్వాహకులు కె. నిరంజన్ రావు గురూజీ ఫోన్ నెంబర్ 8712164646 ను సంప్రదించగలరు.



## బీజేపీ మండల ముఖ్య నాయకుల సమావేశం

**సంస్థాన్ నారాయణపురం, క్రైమ్ మిర్రర్ :-** భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శక్తి కేంద్ర ప్రబారీలు, ప్రముఖులు, రాష్ట్ర,జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పార్టీ బలోపేతం,భవిష్యత్ కార్యాచరణపై నాయకులు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా బీజేపీ వివిధ మోర్చాల మండల అధ్యక్షుల పేర్లను ఖరారు చేసి జిల్లా పార్టీకి పంపించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. అదేవిధంగా ఇటీవల పార్టీ బాధ్యతల నుంచి తొలగించబడిన ముగ్గురు నాయకులు పార్టీ నాయకత్వాన్ని,పార్టీని ఉద్దేశించి ప్రెస్‌మీట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసి, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన నేపథ్యంలో, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి సూచనల మేరకు వారిపై తదుపరి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మండల నాయకులందరూ తీర్మానించారు. ఈ తీర్మానాన్ని జిల్లా అధ్యక్షులకు పంపించాలని నిర్ణయించారు. మండలంలోని ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించాలని సమావేశంలో మరో కీలక తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, ఓబీసీ మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర నరసింహ గౌడ్, వంగరి రఘు, జిల్లా నాయకులు జక్కర్తి బిక్షం, ఆత్మూరి రాములు, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు వెంకటేష్, కార్యదర్శులు కోడూరు బీరప్ప, నర్రి నరసింహ, యువ మోర్చా మండల అధ్యక్షులు విస్కావుల గిరిబాబు గౌడ్, ఉపసర్పంచ్‌లు కట్కూరి భాస్కర్ గౌడ్, మెరుగు సైదులు, అలాగే కుకుడాల మహేందర్ రెడ్డి, నెల్లికంటి శ్రీశైలం, గూడెల్లి బాలరాజు, గజం భద్రయ్య, అంతటి సురేష్ గౌడ్, నెల్లికంటి నరసింహ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించడాన్ని టీపీసీసీ స్టేట్ కోఆర్డినేటర్ (మీడియా, కమ్యూనికేషన్స్) వాసిరెడ్డి నరేష్ తీవ్రంగా ఖండించారు. రాజకీయ కారణాలతో ముఖ్యమంత్రి విదేశీ పర్యటనను అడ్డుకోవడం అంటే తెలంగాణ అభివృద్ధిని, ప్రజల ప్రయోజనాలను అడ్డుకోవడమేనని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి అమెరికా పర్యటన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడం, కొత్త పరిశ్రమలు-- ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేయడం, రాష్ట్ర విద్యా రంగాన్ని ఆధునీకరించడం లక్ష్యంగా ఉందని వాసిరెడ్డి నరేష్ తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల పిల్లలు విదేశాలకు వెళ్లి ఉన్నత విద్య అభ్యసించవచ్చని, అయితే తెలంగాణలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఉన్నత విద్య మీ పిల్లలకేనా? తెలంగాణ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందకూడదా? అని నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు చేపట్టి పెట్టుబడుల కోసం ఇతర దేశాల నాయకులను కలుస్తున్నప్పుడు, తెలంగాణ ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి అమెరికా వెళ్లడాన్ని ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ కోణంలో కాకుండా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని కోరారు. తెలంగాణకు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు వస్తే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ఎందుకు భయమని వాసిరెడ్డి నరేష్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకోవడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి వేగాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందనే అనుమానం ప్రజల్లో కలుగుతోందన్నారు. మీ పిల్లలకు విదేశీ విద్య కావాలి... తెలంగాణ పిల్లలకు మాత్రం ప్రపంచ స్థాయి విద్య ఎందుకు వద్దు? మీ పిల్లల భవిష్యత్తు ఎంత ముఖ్యమో తెలంగాణలోని ప్రతి విద్యార్థి భవిష్యత్తు కూడా అంతే ముఖ్యం" అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు వాసిరెడ్డి నరేష్ సూచించారు. తెలంగాణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వాలని, పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, విద్యా అవకాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి అమెరికా వెళ్తే అది వ్యక్తిగత ప్రయోజనం కోసం కాదు.. తెలంగాణకు పెట్టుబడులు, ఉద్యోగాలు, ఆధునిక విద్య, ప్రపంచ స్థాయి అవకాశాలు తీసుకురావడం కోసం. పర్యటనను అడ్డుకోవడం అంటే రేవంత్ రెడ్డిని కాదు.. తెలంగాణ భవిష్యత్తును అడ్డుకోవడమే అని వాసిరెడ్డి నరేష్ స్పష్టం చేశారు.

## ప్రశాంత్ కాలనీలో తాగునీటి ఎద్దడి

### లైన్‌మన్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



**గండి పేట్,(క్రైమ్ మిర్రర్):** శివరాంపల్లి పరిధిలోని ప్రశాంత్ కాలనీలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడటంతో ప్రజలు సురక్షిత నీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. లైన్‌మన్ కరుణాకర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, డబ్బులు తీసుకుని కొందరికి మాత్రమే నీటిని సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి సదరు లైన్‌మన్‌పై చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

**నీటి విడతలో తీవ్ర వివక్ష**

రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాం పల్లి పరిధిలోని ప్రశాంత్ కాలనీలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడటంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాలనీలోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే నీటిని విడుదల చేస్తూ, మరికొన్ని బస్తీలకు నీరు ఇవ్వకుండా వివక్ష చూపుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**లైన్‌మన్ ఇష్టారాజ్యం, అవినీతి ఆరోపణలు**

అధికారుల నిర్లక్ష్యం, లైన్‌మన్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్ల తాగడానికి చుక్క నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. లైన్‌మన్ కరుణాకర్ కొందరి మాటలు విని వారికి మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారని, గతంలో కొందరి వద్ద డబ్బులు తీసుకుని గంటల తరబడి మంచి నీటిని సరఫరా చేశారనే ఆరోపణలు ఉన్నాయని మండిపడుతున్నారు.

**ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక**

ప్రజలందరికీ సమానంగా నీటి సరఫరా చేయాల్సిన అధికారులు సమస్యను పట్టించుకోకపోవడంతో కాలనీవాసులు తీవ్ర వేదన చెందుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి లైన్‌మన్‌పై తగిన చర్యలు తీసుకుని, నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేసి నిరసన తెలుపుతామని స్థానికులు హెచ్చరించారు.

## నార్సింగి నూతన సీఐని కలిసిన హాల్‌మార్క్ విసీనియా అపార్ట్‌మెంట్ రెసిడెంట్స్




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన డి. విష్ణువర్ధన్ రెడ్డిని హాల్‌మార్క్ విసీనియా అపార్ట్‌మెంట్ రెసిడెంట్స్ ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సీఐతో కమ్యూనిటీ సమస్యలు, రెసిడెంట్స్‌కు పోలీస్ శాఖ నుంచి అందాల్సిన సహకారం తదితర అంశాలపై చర్చించారు. గతంలో ఆర్ఎంసీ ప్లాంట్ సమస్య సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలను సైతం నూతన సీఐ దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమయంలో పోలీస్ శాఖ వ్యవహరించిన తీరుపై రెసిడెంట్స్ తమ అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనంతరం ఈ వ్యవహారం పోలీస్ శాఖ, రెసిడెంట్స్ మధ్య అనవసరమైన ఘర్షణకు దారితీసిందని పేర్కొన్నారు. హైకోర్టు విచారణ అనంతరం ప్లాంట్ శాశ్వతంగా నిలిచిపోవడంతో దుమ్ము, ధూళి, శబ్ద కాలుష్యం నుంచి ప్రజలకు ఉపశమనం లభించిందని తెలిపారు. ఇకపై ఎలాంటి గొడవలు, ఘర్షణలకు తావులేకుండా పరస్పర గౌరవం, సహకారం, సానుకూల కమ్యూనికేషన్‌తో సమస్యలను పరిష్కరించుకోవాలని కోరినట్లు రెసిడెంట్స్ తెలిపారు. అదే సమయంలో కమ్యూనిటీ హక్కులు, న్యాయమైన సమస్యల విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. పోలీస్ శాఖతో భవిష్యత్తులో మరింత మెరుగైన సమన్వయం, సహకారం, పరస్పర అవగాహన కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాల్‌మార్క్ విసీనియా అపార్ట్‌మెంట్ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, లింగ రాజు, అయ్యప్ప రెడ్డి, సుబ్బారావు, గోవర్ధన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో ఘనంగా పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి పట్టణంలో పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఘన స్వాగతం పలికారు. పోచమ్మ దేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం భక్తి వాతావరణంలో వైభవంగా కొనసాగింది.

# ఇళ్ల స్థలాల కోసం కదం తొక్కిన జర్నలిస్టులు

**టీడబ్ల్యూజెఫ్ పాదయాత్రకు అపూర్వ స్వాగతం**

**వివిధ పార్టీలు, ప్రజాసంఘాల సంపూర్ణ సంఘీభావం**

**దశాబ్దాలుగా జర్నలిస్టుల సేవలను ప్రభుత్వం గుర్తించాలి**

**తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలి**

**టిడబ్ల్యూజేఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే ఖదీర్, కే శ్రీనివాసరెడ్డి**









**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పాలకులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజాభివృద్ధి కోసం దశాబ్దాలుగా చేస్తున్న జర్నలిస్టుల సేవలను ప్రభుత్వం గుర్తించి చిరకాల కోరిక ఇళ్లస్థలాలు కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలంలో శనివారం చేపట్టిన పాదయాత్రలో జర్నలిస్టులు కదం తొక్కారు. తొలుత నేలకొండపల్లి మండల కేంద్రంలో కూసుమంచి రోడ్డులోని స్థానిక బివిఆర్ పెట్రోల్ బంక్ నుండి ప్రారంభమైన జర్నలిస్టుల పాదయాత్రకు పాత్రికేయ మిత్రులు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ప్రజలు ఎదురేగి పూలమాలలు వేసి అపూర్వ స్వాగతం పలికారు. కోలాటం, డప్పు వాయిద్యాలు, డీజేతో కొనసాగిన పాదయాత్ర స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుంది. తహసీల్దార్ రాంప్రసాద్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించి తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ కు పాదయాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా జర్నలిస్టు కే నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత అనేక దశాబ్దాలుగా జర్నలిస్టు వృత్తినే నమ్ముకుని కుటుంబాలను త్యాగం చేసి సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తమ కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల జీవితాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారు తప్ప తమ జీవితాలలో వెలుగులు నింపలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయ మిత్రుల కలంపోటుతో మారిన ప్రభుత్వాలు, పాలకులు వాళ్ళ బ్రతుకులను మార్చుకుంటున్నారని తప్ప జర్నలిస్టుల బాగోగులను ఏనాడు పట్టించుకోవడం లేదన్నారు. జర్నలిస్టుల జీవితాలను బాగు చేస్తామని ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం, ఇండ్లు కట్టిస్తామంటూ గొప్పలు చెప్పిన వివిధ పార్టీలు, నాయకులు గద్దెనెక్కినాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని పాలకులను మేల్కొల్పి కనువిప్పు కలిగించేందుకే టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పాదయాత్రకు పిలుపునిచ్చామన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలో తన కలం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు నైజాం దొరలను గడగడలాడించిన అమరజీవి జర్నలిస్టు షోయబుల్లాఖాన్ స్ఫూర్తితో తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామం నుండి పాదయాత్రను చేపట్టామన్నారు. ఈ పాదయాత్ర జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. పాదయాత్రకు అన్ని మండలాలలోని జర్నలిస్టు మిత్రులు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సంఘీభావం, మద్దతు తెలియజేసి విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికైనా పాలకులు తక్షణమే స్పందించి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మాదాసు వెంకన్న, బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను తక్షణమే ప్రభుత్వ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మారుతి నాగేందర్ రెడ్డి, యాస లక్ష్మారెడ్డి, భవాని, పవన్, తిరుపతిరావు, రాంబాబు, పెండ్ర అంజయ్య, దేగల వెంకటేశ్వరరావు, కందికొండ శ్రీనివాసరావు, ఎన్ది కర్ణ, దండా శ్రీనివాసరావు, మారేపల్లి రామదాసు, అచ్యుతరామయ్య, లిక్కి హనుమంతరావు, సంజయ్, నారాయణ, మోర సైదులు, వీరకుమార్, ఇరుగు శ్రీను, దేవేందర్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన జగద్గిరిగుట్ట రెడ్డి సంఘం నాయకులు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 22 (క్రైమ్ మిర్రర్):** కోత్వాల్ రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలను శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా కోత్వాల్ రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. నిజాం ప్రభుత్వంలో కోత్వాల్ గా విధులు నిర్వహించిన ఆయన విద్యారంగం తో పాటు పలు అభివృద్ధి పనులను చేపట్టి ప్రజల మన్ననలను పొందారని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం హైదరాబాద్ నగరంలో ఉచిత హాస్టల్ వసతులు కల్పించి తోడ్పాటు అందించారని అన్నారు. ఆ మహనీయుని సేవలను మర్చిపోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జుల పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి, కోశాధికారి విప్ప విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు వీరారెడ్డి, లక్ష్మారెడ్డి కొత్తపల్లి నరసింహారెడ్డి,సంఘం సభ్యులు నింగమరి శ్రీనివాస్ రెడ్డి, పట్లోళ్ల సంజీవరెడ్డి, పట్లోళ్ల రాజేందర్ రెడ్డి, నల్ల అనంతరెడ్డి, నరేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యాల గున్నచింత..ఘనత...!

**ఊరికి ఊరంత.. అనుబంధమున్న చెట్టు ఈ గున్నచింత...!**

**వందేళ్లకు పైబడిన చరిత్ర**

**తరాలు మారినా చెక్కు చెదరని మహా వృక్షం..**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** ఊరి పేరు చెప్పగానే చుట్టుపక్కల ప్రాంతాల



వాళ్లకు ముందుగా గుర్తుకు వచ్చేది ఒకేఒక్కటి గున్న చింత చెట్టు రావిర్యాల పేరు కూడా గుర్తుకువస్తుంది. అంతటి ప్రాముఖ్యత ఉన్న ఈ చెట్టుకు వంద ఏండ్లకు పైబడిన చరిత్రే ఉంది. ఇది సాధారణ చెట్టు కాదు వందేళ్లకు పైబడిన చరిత్ర ఉన్న పెద్దమనిషి. ఊరికి ఊరంతా దీనితో అనుబంధం ఉంది..ఈ చింత చెట్టు గుబురుగా మండలు మండలుగా పెరగకుండా ఒక భవంతి పైకప్పులాగా చదునుగా పరుచుకొని ఉండటం విశేషం. ఈ చెట్టు చుట్టూ పైకప్పు మాదిరిగా పరిచిన మండలు దట్టంగా ఉండి..ఒకప్పుడు అక్కడ బస్సు కోసం వేచి చూసే గ్రామస్తులకు నీడను ఇచ్చేది. ఈ చెట్టు దట్టంగా పరుచుకొని ఉండటంతో గతంలో దానిపై చాపలు పరిచి వడ్లు ఎండబెట్టేవారని మన పెద్దలు చెప్తారు. కాలం మారింది బస్ స్టాప్ మారింది కానీ ఉన్న చింత మాత్రం అలాగే నిలబడి ఉంది వీడనిస్తూ కథలు చెప్తూ.. ఈరోజుకు కూడా అలసిపోయిన వాళ్లు దాని కింద కూర్చుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు.

గున్న చింత చెట్టు సారాంశం: ఇది వందేళ్లకు పైబడిన చరిత్ర కలిగిన గున్నచింత చెట్టు గురించి. రావిర్యాల గ్రామంలో ఉన్న ఈ చెట్టు గొడుగులా చదునుగా విస్తరించి ఉండి, గ్రామస్తులకు నీడనిచ్చేది. గతంలో రైతులు దీనిపై వడ్లు కూడా ఆరబెట్టేవారని గ్రామస్తులు చెబుతున్నారు.

## హుడా కాలనీలో పాత వస్తువుల సేకరణ కార్యక్రమం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** హుడా కాలనీ కమ్యూనిటీ హాల్‌లో వి ఆర్ 4యు గ్రూప్, తనాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గూంజ్ సంస్థ సహకారంతో పాత వస్తువుల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ వద్ద ఉపయోగంలో లేని పాత బట్టలు, దుస్తులు, పాత్రలు, పుస్తకాలు, దుప్పట్లు తదితర వస్తువులను అందజేశారు. మొత్తం 50 మందికి పైగా తమ పాత వస్తువులను స్వచ్ఛందంగా అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమాజంలో అవసరం లేని వస్తువులను ఇతరులకు ఉపయోగపడే విధంగా అందించడం ద్వారా పునర్వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు, అవసరమైన వారికి సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు, పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.


## ఘనంగా కోత్వాల్ రాజ బహదూర్ వెంకట్రామిరెడ్డి158 వ జయంతి




**క్రైమ్ మిర్రర్ : కొందుర్గు :-** రాజా బహదూర్ వెంకట్ రాంరెడ్డి జన్మదినం సందర్భంగా కొందుర్గు మండల కేంద్రంలో మరియు రాంచెంద్ర పూర్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో కుల మతలకు అతీతంగా వారి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా జోర్లు అర్పిస్తూ నినాదాలు వేసి ఘనంగా 158వ జన్మదినం జరుపుకున్నారు, ఈ సందర్భంగా మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షులు లంకాల రామ కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కో వూరి పురుషోత్తం రెడ్డి, శ్రీధర్ రెడ్డి,బీజేపీ నాయకులు బలవంత్ రెడ్డి, శివా రెడ్డి లు తదితరులు మాట్లాడుతూ బహదూర్ వెంకటరామ రెడ్డి నిజాం నవాబు పరిపాలనలో కొత్వాల్ గా ఉండి, హైదరా బాద్ లో శాంతి భద్రతలు కాపాడి, విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ఎన్నో కళాశాలలను ఏర్పాటు చేసి అన్ని కులాల విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించారు అని, తన దగ్గర ఉన్న ఆస్తిని సేవా కార్యక్రమాలకు పంచి పెట్టి నిరాడంబర జీవితాన్ని గడపడం జరిగింది అన్నారు.. వారి ఆశయాల కోసం అందరము పనిచేయాలని కోరారు బాలికల విద్యను ప్రోత్సాహించడానికి అనేక కళాశాలలు హాస్టలు నిర్మిచి కుల మతాలకు అతీతంగా ఏర్పాటు చేశారు అని వారు అన్నారు వీరు యే ఒక్క కులానికో మతానికో చెందిన వాడు కాదని అందరి వాడని ఎవరికీ అందని వాడని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల రెడ్డి సంగం అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, ఈ కార్యక్రమంలో కొవ్వూరి పురుషోత్తం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మంగన్నగారి బల్వంత్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సత్య నారాయణ రెడ్డి, జంగా రెడ్డి, నవాజి రెడ్డి,కె.పులిందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కె.శ్రీధర్ రెడ్డి ,ఘనంగా కోత్వాల్ రాజ బహదూర్ వెంకట్రామిరెడ్డి158 వ జయంతి.

రాజా బహదూర్ వెంకట్ రాంరెడ్డి జన్మదినం సందర్బంగా కొందుర్గు మండల కేంద్రంలో మరియు రాంచెంద్ర పూర్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో కుల మతలకు అతీతంగా వారి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా జోర్లు అర్పిస్తూ నినాదాలు వేసి ఘనంగా 158వ జన్మదినం జరుపుకున్నారు, ఈ

సందర్భంగా మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షులు లంకాల రామ కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కో వూరి పురుషోత్తం రెడ్డి, శ్రీధర్ రెడ్డి,బీజేపీ నాయకులు బలవంత్ రెడ్డి, శివా రెడ్డి లు తదితరులు మాట్లాడుతూ బహదూర్ వెంకటరామ రెడ్డి నిజాం నవాబు పరిపాలనలో కొత్వాల్ గా ఉండి, హైదరా బాద్ లో శాంతి భద్రతలు కాపాడి, విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ఎన్నో కళాశాలలను ఏర్పాటు చేసి అన్ని కులాల విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించారు అని, తన దగ్గర ఉన్న ఆస్తిని సేవా కార్యక్రమాలకు పంచి పెట్టి నిరాడంబర జీవితాన్ని గడపడం జరిగింది అన్నారు.. వారి ఆశయాల కోసం అందరము పనిచేయాలని కోరారు బాలికల విద్యను ప్రోత్సాహించడానికి అనేక కళాశాలలు హాస్టలు నిర్మిచి కుల మతాలకు అతీతంగా ఏర్పాటు చేశారు అని వారు అన్నారు వీరు యే ఒక్క కులానికో మతానికో చెందిన వాడు కాదని అందరి వాడని ఎవరికీ అందని వాడని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల రెడ్డి సంగం అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, కొవ్వూరి పురుషోత్తం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మంగన్నగారి బల్వంత్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సత్య నారాయణ రెడ్డి, జంగా రెడ్డి, నవాజి రెడ్డి,కె.పులిందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కె.శ్రీధర్ రెడ్డి , బి సుదర్శన్ రెడ్డి నవీన్ రెడ్డి, సాయి రెడ్డి, రాజ వరప్రసాద్ రెడ్డి, నర్సింలు దేవేందర్ గౌడ్ రెడ్డి హాస్టల్ ఇంచార్జ్ కృష్ణ మోహన్, మల్లేష్ స్కూల్ విద్యార్థులు టీచర్లు తదితరులు ఉన్నారు. బి సుదర్శన్ రెడ్డి నవీన్ రెడ్డి, సాయి రెడ్డి, రాజ వరప్రసాద్ రెడ్డి, నర్సింలు దేవేందర్ గౌడ్ రెడ్డి హాస్టల్ ఇంచార్జ్ కృష్ణ మోహన్, మల్లేష్ స్కూల్ విద్యార్థులు టీచర్లు తదితరులు ఉన్నారు.






## బీసీల పట్ల వివక్షత చూపుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

**బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, క్రైమ్ మిర్రర్:-** బీసీల పట్ల వివక్షత చూపుతూ బీసీ కులగనున ఆశాస్త్రీయంగా, అస్పష్టతగా కుల గణన చేసి చేతులు దులుపుకున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి అధ్యక్షతన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 90 శాతం జనాభా ఉన్న బీసీ జాతికి దక్కాల్సిన వాటా దక్కకుండా ప్రధానమంత్రి మోదీ బీసీలను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా నిరసన ర్యాలీలు, సెప్టెంబర్ 20న దేశవ్యాప్తంగా ఉన్న బీసీ ప్రతినిధులను రాష్ట్రానికి ఆహ్వానించి ప్లీనరీ నిర్వహించి నవంబర్ లో లక్ష మందితో పార్లమెంటు ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు నాన చర్ల రమేష్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వరికుప్పల మధు,బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్, యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు నరేష్ ప్రజాపతి,గూడూరు భాస్కర్ అనంతుల సాయి,పబ్బు స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ సాగర్ ఎకో పార్క్‌లో మొక్కల పంపిణీ



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** వనమహోత్సవ వేడుకల్లో భాగంగా హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో హిమాయత్ సాగర్ ఎకో పార్క్‌లో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణ పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక నివాసితులు, ఎకో పార్క్ సందర్శకులకు వివిధ రకాల పండ్ల, పుష్పించే, అలంకరణ మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంచాలని అధికారులు సూచించారు. నగరం మరియు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటేలా ప్రజలను ప్రోత్సహించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ విభాగం అధికారులు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు, మున్సిపల్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజలు మొక్కలను అనువైన ప్రదేశాల్లో నాటి, క్రమం తప్పకుండా నీరు అందిస్తూ వాటిని సంరక్షించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. పట్టణ పచ్చదనం పెంపొందించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పచ్చదనాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.

# గణేష్ శోభాయాత్ర జరిగే బాలాపూర్ నుంచి ఇంజన్ బౌలి వరకు రోడ్డు ను పరిశీలించిన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, అధికారుల బృందం

- నిమజ్జనం జరిగే పత్తికుంట, పల్లె చెరువు, రాజన్న బావి, కిస్మత్ పూర్ మూసి, పీరంచెరువు ప్రాంతాల సందర్శన
- గణేష్ నిమజ్జనోత్సవాలకు రూ. 10 కోట్లు మంజూరు
- సివిల్ వర్క్స్ కు మరో రూ.10 కోట్లు
- రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గణేష్ నిమజ్జనోత్సవాల ఊరేగింపు సాగే బాలాపూర్ నుంచి చాంద్రాయణగుట్ట, ఫలక్ నుమా మీదుగా ఇంజన్ బౌలి వరకు ఉన్న రహదారి ని, రోడ్డులో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను, కరెంటు తీగెలను చూస్తూ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, అధికారుల బృందం పరిశీలించారు. నిమజ్జన ఊరేగింపు ర్యాలీ సందర్భంగా చేపట్టాల్సిన పనులు సకాలంలో చేయడానికి ఈ పర్యటన కొనసాగింది. అక్కడి నుంచి ఇది కాదురా బృందం రాజన్న బావిని సందర్శించారు. రాజన్న బావిలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి నిమజ్జనానికి అనుకూలంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.




అక్కడి నుంచి పల్లె చెరువు చేరుకొన్నారు. పల్లె చెరువు వద్ద క్రేన్ ల ఏర్పాటు, విద్యుత్ లైట్ల ఏర్పాటు, గుర్రపు డెక్క తొలగింపు, ఊరేగింపు కు రోడ్డు అనుకూలంగా చేయడం తదితర పనులపై ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ సమీపంలో ఉన్న పత్తి కుంట (హనుమాన్ సాగర్) ను సందర్శించారు. పత్తి కుంట లో వేల సంఖ్యలో వినాయక నిమజ్జనాలు జరిగే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. క్రేన్ ల ఏర్పాటుతో పాటు, విద్యుత్ లైట్లు, పారిశుధ్య నిర్వహణ బాగుండేలా చూడాలన్నారు. అక్కడి నుంచి కిస్మత్ పూర్ మూసి వద్ద ఏర్పాటు చేయనున్న నిమజ్జన ఏర్పాట్లపై పరిశీలన చేశారు. ఆ పీరం చెరువు ను పరిశీలించారు.

**నిమజ్జనోత్సవాలకు రూ.10 కోట్ల తో పనులు...**

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో సెప్టెంబర్ 14న నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి, నిమజ్జనోత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రూ. 10 కోట్లతో అభివృద్ధి పనులు చేయనున్నట్లు జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. క్రేన్లు , విద్యుత్ లైట్ల ఏర్పాటు, ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ పనులు గుర్రపు డెక్క తొలగించడం ఇలా వివిధ పనులను చేపట్టడానికి ఈ నిధులను ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జనం జరిగిన అనంతరం వ్యర్థాలను తొలగించడం జరుగుతుందన్నారు. నిమజ్జనం ఊరేగింపు సాగే ప్రధాన రహదారులతో పాటు బస్తీలు, కాలనీలలో కూడా రోడ్లను వేయడానికి మరో రూ. 10 కోట్ల పనులకు అనుమతులు తీసుకున్నామన్నారు.

**చెరువు లలో గుర్రపు డెక్కను తొలగిస్తున్నాం...**

మీరాలం చెరువు తో పాటు బాలాపూర్ చెరువు, శివరాంపల్లి శిలాన్ చెరువు, పల్లె చెరువు లలో ఉన్న గుర్రపు డెక్క ను తొలగిస్తున్నాం అని జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ పర్యటనలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ నరేందర్ గౌడ్, ఈ ఈ వెంకట శేషయ్య, డిప్యూటీ కమిషనర్ లు బి సురేందర్ రెడ్డి, పాపయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీలో రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి 157వ జయంతి వేడుకలు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి 157వ జయంతి వేడుకలు రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో అకాడమీ అధికారులు మరియు ఆర్‌బీవీఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ ప్రాంగణంలోని రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి విగ్రహానికి అకాడమీ అధికారులు, ఆర్‌బీవీఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతినిధులు, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**పోలీస్ వ్యవస్థకు వెంకట రామిరెడ్డి ఆదర్శం...**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ, రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి పేరు తెలంగాణ పోలీస్ అకాడమీకి, మొత్తం పోలీస్ వ్యవస్థకు నిరంతర స్ఫూర్తినిస్తోందని అన్నారు. పేదలు, బలహీన వర్గాల ప్రజలకు వెంకట రామిరెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని, పోలీస్ సేవలకు ఆయన ఒక నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శిక్షణార్థుల సంక్షేమం కోసం ఆయన ఏర్పాటు చేసిన నిధి ద్వారా శిక్షణార్థుల పట్ల ఆయనకున్న శ్రద్ధ, దూరదృష్టి స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు.అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఆయన పేరుతో తెలంగాణ పోలీస్ అకాడమీని మరింత అభివృద్ధి చేసుకోవడం గర్వకారణమని, భవిష్యత్ పోలీస్ అధికారులకు ఆయన జీవితం, సేవలు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.

**విద్యారంగంలో విశేష సేవలు...**

ఆర్‌బీవీఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షుడు కొండ



లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ, రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. విద్య ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేసేందుకు అనేక విద్యాసంస్థలను ఏర్పాటు చేసి, ఎంతోమందికి విద్యావకాశాలు కల్పించిన ఆయన సేవలను కొనియాడారు. సమాజ సేవ, విద్యాభివృద్ధి, ప్రజాసేవలో ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు.

**వెంకట రామిరెడ్డి పోలీసింగ్ శైలి ఆదర్శనీయం...**

రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ తిరుపతి రెడ్డి రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి బాల్యం, ఆయన ఎదిగిన తీరు, పోలీస్ శాఖలోకి వచ్చిన విధానం తదితర అంశాలను వివరించారు. నిజాం కాలంలో హైదరాబాద్ కొత్వాల్‌గా ఆయన నిర్వహించిన బాధ్యతలు, ప్రజలతో ఆయన వ్యవహరించిన తీరు, పోలీసింగ్‌లో ఆయన అనుసరించిన ప్రత్యేక విధానాన్ని వివరించారు. ప్రజల భద్రత, సంక్షేమం, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఆయన అందించిన పోలీస్ సేవలు నేటి పోలీస్ అధికారులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రస్తుత పోలీస్ అధికారులు, శిక్షణార్థులు రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

**ప్రత్యేక అతిథులకు జ్ఞాపికలు...**

కార్యక్రమం అనంతరం ఆర్‌బీవీఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షుడు కొండ లక్ష్మీకాంతరెడ్డి, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ తిరుపతి రెడ్డిలకు తెలంగాణ పోలీస్ అకాడమీ తరఫున జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, నరహరి, డీఎస్పీలు ఆదూరి శ్రీనివాసరావు, కృష్ణ, తోట శ్రీనివాసులు, తిరుపతి, జగదీశ్వర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, అకాడమీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో తీవ్ర చర్చనీయాంశమైన ప్రమాణ పర్వం

**చండూరు, క్రైమ్ మిర్రర్:** మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు విసిరిన ప్రమాణాల సవాలు స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బీఆర్ఎస్ ధర్నా కార్యక్రమంలో మున్సిపాలిటీలో అవినీతి జరిగిందని, కౌన్సిలర్లు, చైర్మన్ లంచాలు తీసుకున్నారని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన ఆరోపణలను కౌంటర్ చేస్తూ చైర్మన్ కోడి శ్రీనివాసులు శనివారం ఉదయం 9:00 గంటలకు చండూరు శిర్దపల్లి రోడ్డులోని శ్రీ అంజనేయ స్వామి ఆలయంలో ప్రమాణానికి రావాలని సవాలు విసిరిన సంగతి తెలిసిందే. అయితే, మున్సిపల్ చైర్మన్ సవాలు చేసిన సమయానికి ఆలయం వద్దకు కోడి శ్రీనివాసులుతో పాటు పాలకవర్గం, వర్తకులు, వ్యాపారస్తులు చేరుకుని ప్రమాణానికి సిద్ధమవ్వగా, మాజీ



ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాత్రం హాజరుకాకపోవడం గమనార్హం. ఈ సందర్భంగా మాట్లాడిన స్థానిక నాయకులు, తమపై చేసిన అవినీతి ఆరోపణలు నిరూపించేందుకు లేదా స్వామివారి ముందర ప్రమాణం చేసేందుకు కూసుకుంట్ల వెనుకాడారని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాకపోవడం ద్వారా ఆయన చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదని తేలిపోయిందని, ప్రజలు ఆయన మాటలను ఇకపై నమ్మరని వ్యాఖ్యానించారు. ఆధారాలు లేని ఆరోపణలు చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వెంటనే మునుగోడు నియోజకవర్గ ప్రజలకు, మున్సిపల్ పాలకవర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, కౌన్సిలర్లు బుషిపాక వాసు, కోడి సుష్మ వెంకన్న,కటకం రమేష్,కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, మొగుదాల వెంకన్న, మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ ఐతరాజు మల్లేష్, మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ కన్నబోయిన నాగరాజు,దోటి వెంకటేష్ యాదవ్,పున్న సైదులు, స్థానిక వైన్ షాప్ యజమానులు, పండ్లబండి వ్యాపారస్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ

## రాష్ట్ర అధికార ప్రతినిధిగా షేక్ బాజీ బాబా నియామకం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా షేక్ బాజీ బాబా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ మహమ్మద్ షకీల్ హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో షేక్ బాజీ బాబాకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ మహమ్మద్ షకిల్ మాట్లాడుతూ పార్టీ సమావేశాలు అదేవిధంగా పార్టీ అభివృద్ధి కోసం మీడియా సమావేశాలు ప్రజా సమస్యలపై గొంతుకగా అధికార ప్రతినిధిగా బాజీ బాబాలు నియమించడం జరిగిందని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా తనపై పెద్ద ఎత్తున



బాధ్యతను అందజేసిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జాతీయ అధ్యక్షుడు ఖాదర్ మోయుద్దీన్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేరళ మంత్రివ కునాల్ కుట్టి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర కమిటీ వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారి పక్షాన నిలబడి తన గొంతుకను వినిపిస్తానని పార్టీ అభివృద్ధి కోసం పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో పార్టీని అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. దేశవ్యాప్తంగా ఐదుగురు ఎంపీలు 26 మంది ఎమ్మెల్యేలు తమిళనాడు కేరళ రెండు రాష్ట్రాలలో ప్రభుత్వంలో భాగస్వాములుగా తమ పార్టీ ఉందని పార్టీ కోసం నిరంతరం పార్లమెంట్లో ప్రశ్నించే తమ ఎంపీలు ఉన్నారని ఇలాంటి పెద్ద పార్టీలో తాను పనిచేయటం చాలా గర్వంగా ఉందని పార్టీ ఇచ్చిన ఏ బాధ్యతను అయినా క్రమశిక్షణతో నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.



# మునాసత్ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వెల్దండ మండలంలోని సిలోని బండ తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ మునాసత్ దేవాలయాన్ని శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సామాజిక ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే, సంబంధిత అంశాలపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో మాదకద్రవ్యాల వ్యతిరేక పరుగు కోసం విస్తృత ప్రచారం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 30న కల్వకుర్తిలో నిర్వహించనున్న "తొలి 2 కె రన్ -- సే నో టు డ్రగ్స్" కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నిర్వాహకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం, సాయంత్రం కల్వకుర్తి పట్టణంలోని ప్రధాన క్రీడా మైదానాల్లో వాకింగ్, వ్యాయామం చేస్తున్న యువతను నిర్వాహకులు కలిసి కార్యక్రమం ఉద్దేశ్యాన్ని వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పరుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లా క్రికెట్ సంఘం ప్రధాన కార్యదర్శి సుధాకర్‌ను, ఆయన తల్లిదండ్రులను నిర్వాహకులు కలిసి కార్యక్రమానికి ఆహ్వానించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత, విద్యార్థుల భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలపై అవగాహన కల్పించడంతో పాటు క్రీడలు, ఆరోగ్యకరమైన జీవనశైలిపై ఆసక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాల్లో వాకింగ్ చేస్తున్న యువకులను కలిసి వారిని కూడా పరుగు కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. కల్వకుర్తి పట్టణంలోని వివిధ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను కలిసి తమ పాఠశాలల విద్యార్థులను పెద్ద సంఖ్యలో క్యార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. "మత్తు వాడితే కలలు కూలిపోతాయి.. మత్తు మానితే కలలు నిజమవుతాయి" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి, యువతకు చేరవేయాలనే లక్ష్యంతో ఈ పరుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**పరుగు కార్యక్రమం వివరాలు...**

**తేదీ: ఆగస్టు 30, 2026.. సమయం: ఉదయం 6 గంటలకు**

**ప్రారంభ స్థలం: సీబీఎం కళాశాల, కల్వకుర్తి**

14 సంవత్సరాల లోపు బాలురు, బాలికలకు ప్రత్యేక విభాగంలో, 14 సంవత్సరాలు పైబడిన వారికి అందరికీ అందుబాటులో ఉండే విభాగంలో పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు నగదు బహుమతులు అందజేయడంతో పాటు పాల్గొనే ప్రతి ఒక్కరికీ పాల్గొన్న ధ్రువపత్రం, బంగారు పతకం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి భారత క్రీడా ప్రాధికార సంస్థ, భారత అథ్లెటిక్స్ సమాఖ్య, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ, తెలంగాణ అథ్లెటిక్స్ సంఘం సహకారం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, యువత తమ పిల్లలను పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు కోరారు. మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేసి యువతలో ఆరోగ్యకరమైన జీవన విధానంపై చైతన్యం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

# జర్నలిస్టుల పాదయాత్ర చరిత్రాత్మకం

### ఇండ్ల స్థలాల కోసం రోడ్డెక్కిన కలం సైన్యం

### షోయాబుల్లాఖాన్ స్ఫూర్తితో సుబ్లేడు నుంచి పోరాట పయనం

### ఇండ్ల స్థలాలు సాధించేవరకూ పోరాటం

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి






**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి నిత్యం అక్షరాలతో పోరాడే జర్నలిస్టులు.. తమ న్యాయమైన హక్కుల కోసం తొలిసారి రోడ్డెక్కారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (హెచ్-2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు అడుగడుగునా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. జర్నలిస్టుల హక్కుల కోసం సాగుతున్న ఈ పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయే ఉద్యమంగా మారుతుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

**షోయాబుల్లాఖాన్ అడుగుజాడల్లో.. జర్నలిస్టుల హక్కుల బాటలో**

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలంతో పోరాడి, రజాకారుల చేతుల్లో పాశవికంగా హతమైన తొలితరం జర్నలిస్టు షోయాబుల్లాఖాన్ జన్మస్థలమైన సుబ్లేడు గ్రామం నుంచి ఈ చారిత్రాత్మక పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. శనివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం జర్నలిస్టులు పాదయాత్రను ప్రారంభించారు. ప్రజల గొంతుకగా నిలిచిన షోయాబుల్లాఖాన్ స్ఫూర్తితో.. నేటి జర్నలిస్టుల హక్కుల కోసం సాగుతున్న ఈ పోరాటం అక్షరానికి ఉన్న శక్తిని మరోసారి చాటిచెబుతోందని నాయకులు పేర్కొన్నారు.

**అడుగడుగునా ప్రజల హారతులు..**

రాజకీయ, ప్రజా సంఘాల సంఘీభావం జర్నలిస్టుల పాదయాత్రకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. కోలాటాలు, డప్పు వాయిద్యాలతో కళాకారులు పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు. పలుచోట్ల మహిళలు హారతులు ఇచ్చి అడుగడుగునా జర్నలిస్టులకు బ్రహ్మరథం పట్టారు. ఘనంగా స్వాగతించారు. ప్రజల సమస్యల కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టులు తమ సమస్యల కోసం రోడ్డెక్కడం బాధాకరమని, వారి న్యాయమైన పోరాటానికి అండగా నిలుస్తామని వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు స్పష్టం చేశారు.

**తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే ప్రత్యేక అధ్యాయం**

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం చేపట్టిన ఈ పాదయాత్ర తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలుస్తుందని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు పేర్కొన్నారు. భారతదేశంలో ఒడిశాలో తొలిసారి జర్నలిస్టులు హక్కుల కోసం పాదయాత్ర చేపట్టిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ, అదే స్ఫూర్తితో తెలంగాణలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

**హామీ కాదు.. హక్కుగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**

ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాల హామీని ఇక ఆలస్యం చేయకుండా అమలు చేయాలని వారు కోరారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ.. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టులకు సొంత ఇంటి కల కూడా నెరవేరకపోవడం ఆవేదనకరమన్నారు. ఎన్నో కుటుంబాల కన్నీళ్లను వార్తలుగా మార్చే జర్నలిస్టుల జీవితాల్లోనూ ఒక వెలుగు నింపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. "ఇండ్ల స్థలాలు సాధించే వరకు ఈ పోరాటం ఆగదు.. జర్నలిస్టుల హక్కు సాధించే వరకు ప్రతి అడుగు ముందుకే" అని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రతి జర్నలిస్టు అడుగు కలపాలి.. ప్రభుత్వం స్పందించాలన్నారు. ఇది ఒక్క సంఘం పోరాటం కాదని.. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న ప్రతి జర్నలిస్టు కుటుంబం యొక్క ఆకాంక్ష అని వారు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి జర్నలిస్టు ఈ పాదయాత్రలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఒకరి అడుగు మరొకరికి బలంగా మారాలని, జర్నలిస్టుల ఐక్యతే ప్రభుత్వంపై న్యాయమైన ఒత్తిడిని పెంచుతుందని అన్నారు. జర్నలిస్టుల పాదయాత్రకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కళాకారులు, మహిళలు, ప్రజలకు టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల గొంతుకగా నిలిచే జర్నలిస్టుల గొంతును ప్రభుత్వం కూడా ఆలకించి, ఇచ్చిన హామీని అమలు చేస్తూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు, జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి కొత్త యాకేష్, జిల్లా కమిటీ సభ్యులు నాగిరెడ్డి, లక్ష్మారెడ్డి, పెంద్ర అంజయ్య, ఎన్.డి కర్ణ, దగ్గుపాటి మాధవరావు, టిడబ్ల్యూజేఎఫ్ మండల నాయకులు పోలేపొంగు నాగరాజు, భూక్య రాజేష్, రాథోడ్ కమల్ల వీరయ్య నవిలే బాబు, గాదరి వెంకన్న, స్థానిక సర్పంచ్ సంఘబత్తుల స్వాతి-సుమన్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ, బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీధర్ రెడ్డి, తకెళ్లపల్లి నరేందర్ రావు, బొడ్డుపల్లి నాగప్రసాద్, నల్లగట్టు శ్రీనివాస్, సిపి(ఐ)ఎం రాష్ట్ర నాయకులు బండి రమేష్, బషీరుద్దీన్ కొమ్ము శ్రీను, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజపంథా నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు, తిమ్మిడి హన్మంతరావు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి నాయకులు గొర్రెపాటి రమేష్, బీఎస్పీ ఎన్నబోయిన రమేష్, యాదవ్ నల్లగట్టు శంకర్, సీఐటీయూ మండల నాయకులు వశపొంగు వీరన్న, ఎంఆర్పీఎస్ నాయకులు చింతరాల నాగభూషణం, టిజేఏసీ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ శిక్షణ తరగతుల్లో పార్టీ నిర్మాణంపై అవగాహన



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సీపీఎం ఖమ్మం అర్బన్ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా "పార్టీ విశిష్టత -- నిర్మాణం" అనే అంశంపై పిట్టల రవి క్లాస్‌ను బోధించారు. పార్టీ సిద్ధాంతాలు, నిర్మాణం, కార్యకర్తల బాధ్యతలు, పార్టీని ప్రజల్లో మరింత బలోపేతం చేయాల్సిన అంశాలపై ఆయన వివరించారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా బత్తిని ఉపేందర్ వ్యవహరించారు. కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె. మీరా, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ పాల్గొన్నారు. అలాగే సీపీఎం ఖమ్మం నగర నాయకులు జే. వెంకన్న, బాబు, సీహెచ్. వీరభద్రం, ఎర్రవైన గోవిందు, పి. నాగేశ్వరరావు, తీగల వెంకటేశ్వర్లు, మోదం శ్రీనివాసరావు, ఏఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, నిర్మాణ పద్ధతులు, ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉపయోగపడతాయని నాయకులు తెలిపారు.

## మణికొండలో ట్రాఫిక్ సమస్యలపై పార్టీలకతీతంగా భారీ ర్యాలీ

### రోడ్డు విస్తరణ, పార్కింగ్, ఆక్రమణల తొలగింపు చేపట్టాలని డిమాండ్




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మణికొండ ప్రాంతంలో రోజురోజుకూ తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం 10 గంటలకు మర్రిచెట్టు సర్కిల్ నుంచి ఆదిత్య దేవా వరకు పార్టీలకతీతంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సుమారు 200 మంది ప్రజలు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఐటీ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. మణికొండలో ప్రధానంగా 100 ఫీట్ల రోడ్డు విస్తరణను వెంటనే చేపట్టాలని, రహదారులపై ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి పునఃస్థాపించాలని, ఆర్టీఏ కార్యాలయాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, సరైన పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని ర్యాలీలో పాల్గొన్న ప్రజలు డిమాండ్ చేశారు. అదేవిధంగా ట్రాఫిక్‌కు అనుగుణంగా డైవర్షన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. మణికొండలో ప్రతిరోజూ గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ర్యాలీలో పాల్గొన్న వారు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ సమస్యల కారణంగా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులకు సైతం దారి దొరకక ప్రాణనష్టం జరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. పాఠశాలలకు పిల్లలను సకాలంలో పంపించలేకపోతున్నామని, ఉద్యోగులు కార్యాలయాలకు సమయానికి చేరుకోలేకపోతున్నారని తెలిపారు. మణికొండ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ఐటీ ఉద్యోగులు ప్రభుత్వానికి కోట్లాది రూపాయల పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కనీస మౌలిక సదుపాయాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న నిధులతో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీపై ఉందని అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించి మణికొండ ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ర్యాలీలో పాల్గొన్న కాలనీవాసులు డిమాండ్ చేశారు. సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి కార్యాచరణకు దిగాల్సి నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించి 100 ఫీట్ల రోడ్డు విస్తరణ, ఆక్రమణల తొలగింపు, పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై తగిన నిర్ణయాలు తీసుకోవాలని ర్యాలీలో పాల్గొన్న ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో రవికాంత్ రెడ్డి, బీరప్ప, రఘుసతీష్ కుమార్, వెంకటాచారి, వినోద్, శివరాం రెడ్డి, బాలకృష్ణ, బి. శివకుమార్, రాజశేఖర్‌తో పాటు పంచవటి కాలనీ, హుడా కాలనీ, భాగ్యలక్ష్మి కాలనీ, చైతన్య కాలనీ, శివపురి కాలనీ వాసులు పాల్గొన్నారు. అలాగే దూళిపాళ సీతారాం, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి,సుమనలిని, బాబురావు, శ్రీధర్, అరిఫ్,తో పాటు మణికొండ సీనియర్ సిటిజన్ల సంఘం సభ్యులు ర్యాలీలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## కాస్తు మాది.. రికార్డుల్లో వేరొకరి పేరు!

### ఐదెకరాల లావణి పట్టా భూమి రికార్డుల మార్పుపై కుటుంబం ఆరోపణ.. కులం పేరుతో దూషించారంటూ ఏసీపీకి ఫిర్యాదు





**జైపూర్, ఆగస్టు 22 (క్రైమ్ మిర్రర్):** తమ కుటుంబం 2008 నుంచి కాస్తులో ఉన్న ఐదెకరాల లావణి పట్టా భూమి తమకు తెలియకుండానే ఇతరుల పేరుపైకి మారిందని గంగిపల్లికి చెందిన ఎనగందుల భూమక్క, నర్సయ్య ఆరోపించారు. భూ రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతూ అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి సమస్యను వివరించగా కులం పేరుతో దూషించి అవమానించారని, సిబ్బందితో బయటకు పంపించారని ఆరోపిస్తూ జైపూర్ ఏసీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

**2008 నుంచి తమ కాస్తులోనే..:** బాధితుల వివరాల ప్రకారం.. జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 102/హెచ్1లో ఐదెకరాల లావణి పట్టా భూమి ఉందని తెలిపారు. 2008 నుంచి తమ కుటుంబం ఆ భూమిని కాస్తు చేసుకుంటూ వస్తోందని పేర్కొన్నారు. అయితే ఇటీవల రెవెన్యూ రికార్డులను పరిశీలించగా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే భూమి ఇతరుల పేర్లపైకి మారినట్లు గుర్తించామని చెప్పారు.భూమికి సంబంధించిన పాత, ప్రస్తుత రెవెన్యూ రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి, రికార్డుల్లో మార్పులు ఎలా జరిగాయో విచారణ జరిపించాలని అధికారులను కోరారు.

**భూమి అడిగితే.. అవమానం!:** భూ సమస్యను పరిష్కరించుకోవడానికి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తమ గోడును వివరించే ప్రయత్నం చేయగా, తహసీల్దార్ కులం పేరుతో దూషించి అవమానకరంగా మాట్లాడారని బాధితులు ఆరోపించారు. అనంతరం సిబ్బందితో తమను కార్యాలయం నుంచి బయటకు పంపించారని పేర్కొన్నారు. న్యాయం కోసం అధికారులను ఆశ్రయించిన తమ పట్ల ఇలా వ్యవహరించడం బాధాకరమని తెలిపారు.

**నిష్పక్షపాత విచారణకు విజ్ఞప్తి:** సర్వే నంబర్ 102/ హెచ్1లోని ఐదెకరాల భూమికి సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించి, 2008 నుంచి తమ కాస్తులో ఉన్న భూమి ఇతరుల పేరుపైకి ఎలా మారిందో తేల్చాలని బాధితులు కోరారు. తమ హక్కులు నిర్ధారణ అయితే భూమిపై న్యాయపరమైన హక్కులను కాపాడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే కులం పేరుతో దూషించారన్న ఆరోపణపైనా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జైపూర్ ఏసీపీని కోరినట్లు ఎనగందుల భూమక్క, నర్సయ్య తెలిపారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్

### లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేత

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: సీఎం రిలీఫ్ ఫండ్ ను నిరుపేదలైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో శనివారం పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో, అధ్యక్షులు గోపాల్ నాయక్ నాయకులతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు కుల్కచర్ల మండలానికి చెందిన కామునిపల్లి బలిజ ఈశ్వరమ్మ,చెరువు ముందల తండా జరుపల సరిత,బుర్కా రమేష్ కు చెక్కులను అందజేయడం జరిగింది, సీఎం రిలీఫ్ పండు చెక్కులను చెక్కులను మంజూరు చేయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరమని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల అభ్యున్నతికి పని చేస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ పరమటి అంజిలయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పెంటమీది వెంకటయ్య,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, కామునిపల్లి సర్పంచ్ మోర సత్యమ్మ వెంకటయ్య, బండ వెల్కిచర్ల సర్పంచ్ మడుగు శ్రీనివాస్,చెరువు ముందల తండా సర్పంచ్ రవీందర్, కుల్కచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడుమూరి రాంరెడ్డి,చెల్లాపూర్ ఉపసర్పంచ్ దానగల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ బాలయ్య, ల్యాగల నర్సిములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ల్యాగల లాలు, గోపాల్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు మిత్ర గ్రౌండ్‌లో సైబర్ క్రైమ్ అవగాహన

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 22: ప్రజల్లో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించేందుకు పటాన్‌చెరు పోలీసుల ఆధ్వర్యంలో శనివారం మిత్ర గ్రౌండ్‌లో వాకర్స్‌కు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పటాన్‌చెరు సీఐ ఎం. రవీందర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పాల్గొని సైబర్ మోసాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తెలియని, అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయరాదని, ఓటీపీ, ఏటీఎం, డెబిట్ కార్డు పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు వంటి రహస్య సమాచారాన్ని ఎవరికీ వెల్లడించరాదని సూచించారు. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిల్స్, ఆన్‌లైన్ ఆఫర్లకు స్పందించే ముందు వాటి నిజస్వరూపాన్ని నిర్ధారించుకోవాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ అధికారులకు సమాచారం అందించాలని సీఐ ఎం. రవీందర్ సూచించారు. ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడం, సురక్షితమైన డిజిటల్ వినియోగంపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశ్యమని తెలిపారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.